PRGI NO: APTEL/26/A1204
# కింగ్
డైలీ న్యూస్ పేపర్
King Daily News Paper

**హైదరాబాద్‌కు భారీ వర్ష సూచన..**

**ఉద్యోగులకు, విద్యార్థులకు పోలీసుల కీలక అడ్వైజరీ**

ఉద్యోగులు, విద్యార్థులు ముందుగానే ఇళ్లకు వెళ్లాలని పోలీసుల సూచన

సాయంత్రం 3:30 నుంచే కార్యాలయాలు మూసివేయాలని విజ్ఞప్తి

గత అనుభవాల దృష్ట్యా ట్రాఫిక్ సమస్యల నివారణకు ముందస్తు చర్యలు

రాష్ట్రవ్యాప్తంగా జూన్ 27 వరకు వర్షాలు కురిసే అవకాశం

విజయవాడ,హైదరాబాద్ సంపుటి 01 సంచిక 77 ఎడిటర్ : కలిదిండి రఘురామ రాజు మంగళవారం 22 జూన్ 2026 వెల -3 పేజీలు

# ఆ పార్టీల కుట్ర - ప్రతి అంశాన్ని రాజకీయం చేసే యత్నం చంద్రబాబు



**ఫేక్ ప్రచారం చేస్తూ ఉద్యోగులను ఇబ్బంది పెడుతున్నారు**

**- మానవీయ కోణంలో పీజీఆర్ఎస్ అర్జీలు పరిష్కారం**

**- ఆర్టీజీఎస్‌పై సమీక్షలో అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం**




అమరావతి

రాష్ట్రంలో కుట్రలు పన్నే పార్టీలు ఉన్నాయని, ప్రతి అంశాన్ని రాజకీయం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్వజమెత్తారు. వివిధ సంఘటనలకు కులం, మతం అనే రంగు పులుముతున్నారని దుయ్యబట్టారు. వాటిని వివాదాస్పద అంశాలుగా మార్చేస్తున్నారని మండిపడ్డారు. ఫేక్ ప్రచారం చేస్తూ ఉద్యోగులు, అధికారులను బద్నాం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆక్షేపించారు. ఇలాంటి విషయాల్లో

2

# డీటీవో వెంకన్న మృతిపై రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి.. విచారణకు ఆదేశం

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో టిప్పర్ ఢీకొని డీటీఓ వెంకన్న దుర్మరణం

విచారణ జరపాలంటూ రవాణాశాఖ జాయింట్ కమిషనర్‌కు రేవంత్ ఆదేశం

వెంకన్న కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని సీఎం హామీ



జయశంకర్ భూపాలపల్లి

2

# పవన్ పై వ్యాఖ్యలు... దువ్వాడ శ్రీనివాస్‌ను విచారిస్తున్న పోలీసులు

పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యల కేసు

శ్రీకాకుళం జిల్లా కొత్తూరు పోలీస్ స్టేషన్ కు వచ్చిన దువ్వాడ

దువ్వాడ అనుచరులను బయటే ఆపేసిన పోలీసులు

శ్రీకాకుళం జిల్లా

ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారనే కేసులో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ శ్రీకాకుళం జిల్లా కొత్తూరు పోలీస్ స్టేషన్ కు



2

# ప్రజా ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రోగ్రెస్ రిపోర్టులు

**సోమవారం నుంచి కీలకాంశాలపై యాక్షన్ టేకెన్ రిపోర్టులు**

**మొత్తం 10 అంశాలపై రిపోర్టులు సిద్ధం**

**4 అంశాలపై ప్రోగ్రెస్ రిపోర్టులను విడుదల చేయనున్న సీఎం చంద్రబాబు**

అమరావతి

ప్రజా ప్రభుత్వం సాధించిన విజయాలు ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ప్రజా ప్రభుత్వ రెండేళ్ల పాలనపై 'ప్రోగెస్ రిపోర్ట్ 2024-26' పేరుతో విడుదల చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రులు, అధికారులను ఆదేశించారు. 2024లో అధికారం చేపట్టిన వెంటనే గత ప్రభుత్వ పాలనలో జరిగిన విధ్వంసంపై ఇచ్చిన 7 శ్వేత పత్రాలపై యాక్షన్ టేకెన్

2



# మెగాస్టార్ చిరంజీవిని కలిసిన తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు

చిరంజీవి నివాసానికి వెళ్లిన రాంచందర్ రావు

కేంద్ర ప్రభుత్వ ప్రగతికి సంబంధించిన స్పెషల్ బుక్, బ్రోచర్లను అందించిన రాష్ట్ర బీజేపీ చీఫ్

ఇది మర్యాదపూర్వక భేటీ మాత్రమే అంటున్న బీజేపీ వర్గాలు

తెలంగాణ

2



# 10 సూత్రాల అమలు.. సీఎం చంద్రబాబు సమక్షంలో కీలక ఒప్పందం

**స్వర్ణాంధ్ర 2047 విజన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం కీలక ఒప్పందం**

**ప్రణాళికా విభాగంతో కేఆర్ఈఏ వర్సిటీకి చెందిన ఐఎఫ్ఎంఆర్ ఎంఓయూ**

**15 శాతం వృద్ధిరేటు సాధనే లక్ష్యమన్న ముఖ్యమంత్రి చంద్రబాబు**

**జీరో పావర్టీ, వాటర్ సెక్యూరిటీ, డీప్ టెక్ మిషన్లపై తొలుత దృష్టి**

**పది సూత్రాల అమలుకు రాష్ట్రస్థాయి కమిటీ, వర్కింగ్ గ్రూపుల ఏర్పాటు**

అమరావతి

ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దే లక్ష్యంతో రూపొందించిన 'స్వర్ణాంధ్ర 2047 విజన్' అమలులో ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ఇందులో భాగంగా నిర్దేశించిన పది సూత్రాలను సమర్థంగా అమలు చేసేందుకు రాష్ట్ర ప్రణాళికా విభాగం, కేఆర్ఈఏ యూనివర్సిటీ ఆధ్వర్యంలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ రీసెర్చ్ (ఐఎఫ్ఎంఆర్) మధ్య సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో అవగాహన ఒప్పందం (ఎంఓయూ) జరిగింది. సచివాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రణాళికా విభాగం ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, ఐఎఫ్ఎంఆర్ ప్రతినిధి కపిల్ విశ్వనాధన్ ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో 15

2



# నాంపల్లి కోర్టు సమన్లు - విచారణకు వర్చువల్‌గా హాజరైన అల్లు అర్జున్

సంధ్య థియేటర్ కేసు విచారణకు ఆన్‌లైన్‌లో హాజరైన అల్లు అర్జున్

- షూటింగ్ వల్ల వ్యక్తిగతంగా హాజరు కాలేకపోతున్నట్లు కోర్టుకు వెల్లడి

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరుకు అనుమతి ఇచ్చిన కోర్టు

హైదరాబాద్

2



## ఆ పార్టీల కుట్ర - ప్రతి అంశాన్ని రాజకీయం చేసే యత్నం చంద్రబాబు

మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తప్పుడు ప్రచారాలను, విద్వేషాలు పెంచే ఘటనల్ని కంట్రోల్ చేసేలా ఉద్యోగులు, అధికారులు అప్రమత్తతతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. మానవీయ కోణంలో పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారించాలని అధికారులను ఆదేశించారు. ఆర్టీజీఎస్‌పై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

తప్పు చేసిన వాడు ఎప్పుడూ తప్పించుకోలేడు : ఇటీవల కాలంలో మానసిక సమస్యల కారణంగా కూడా కొంత మంది నేరాలకు పాల్పడుతున్నారని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్, గంజాయిలకు అలవాటు పడి తప్పు దారి పడుతున్నారని వ్యాఖ్యానించారు. 2019లో జరిగిన కొన్ని నేరాలను ఇప్పుడు ట్రేస్ చేసి పట్టుకుంటున్నారని, శిక్షలు కూడా పడుతున్నాయని గుర్తు చేశారు. ఇలాంటివి ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని చంద్రబాబు తెలిపారు. తప్పు చేసిన వాడు ఎప్పుడూ తప్పించుకోలేడని హెచ్చరించారు.

డిసెంబర్ నెలలో క్వాంటం కంప్యూటర్ లాంఛ్ చేసేలోగా క్వాంటం పార్కు, సెమీ కండక్టర్ల పార్క్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని చంద్రబాబు సూచించారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి వివిధ శాఖల పని తీరుపై సమీక్షించారు. సమస్య పరిష్కారం కోసం అధికారులు, ఉద్యోగుల వద్దకు వచ్చే పౌరులతో సౌమ్యంగా వ్యవహరించాలన్నారు. ఏపీకి బలమైన మానవ వనరుల వ్యవస్థ అవసరమని గుర్తుచేశారు. వినూత్నంగా ఆలోచన చేయకపోతే వ్యవస్థలు నిర్వీర్యం అవుతాయని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ప్రజల ముందుకు రెండేళ్ల అభివృద్ధిపై నివేదికలు : మరోవైపు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో చేసిన అభివృద్ధి, సాధించిన విజయాలను నేరుగా ప్రజల ముందు ఉంచనుంది. ఇందుకోసం ఆయా రంగాల వారీ 10 అంశాలపై నివేదికలు విడుదల చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే నిర్ణయించారు. 10 అంశాల్లో అభివృద్ధి, ఆర్థిక రంగం, సుపరిపాలన, సంక్షేమం–సాధికారత అంశాలకు సంబంధించిన నివేదికలను ముఖ్యమంత్రి విడుదల చేస్తారు.

## డీటీవో వెంకన్న మృతిపై రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి.. విచారణకు ఆదేశం

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విధి నిర్వహణలో ఉండగా బొగ్గు టిప్పర్ లారీ ఢీకొని జిల్లా రవాణా శాఖ అధికారి (ఇుూ) ఎం. వెంకన్న ఘోర మరణం చెందిన ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. డీటీఓ వెంకన్న మృతిపై సమగ్ర విచారణ జరపాలని రవాణాశాఖ జాయింట్ కమిషనర్‌ను సీఎం ఆదేశించారు. ఈ ఘటనపై వీలైనంత త్వరగా పూర్తి స్థాయి నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని స్పష్టం చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రెస్ నోట్ విడుదల చేసింది.

వెంకన్న మృతి పట్ల సంతాపం ప్రకటించిన సీఎం.. ఆయన కుటుంబానికి ప్రభుత్వం తరఫున భరోసా ఇచ్చారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన డీటీఓ వెంకన్న కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పరంగా ఆ కుటుంబానికి అందాల్సిన అన్ని ప్రయోజనాలు త్వరగా అందేలా చూస్తామన్నారు. ప్రమాదం వివరాల్లోకి వెళితే... ఈ ఉదయం గణపురం మండలం చెల్పూరు శివారులో వాహనాలను తనిఖీలు చేస్తుండగా బొగ్గు లోడ్‌తో వెళుతున్న టిప్పర్ లారీ వెంకన్నపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు.

## పవన్ పై వ్యాఖ్యలు... దువ్వాడ శ్రీనివాస్‌ను విచారిస్తున్న పోలీసులు

హాజరయ్యారు. ఈ క్రమంలో పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దువ్వాడ శ్రీనివాస్ భారీ సంఖ్యలో తన అనుచరులను వెంటబెట్టుకుని కొత్తూరు పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. అయితే విచారణకు అంతమంది రావడంపై పోలీసులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎలాంటి ముందస్తు అనుమతి లేదంటూ దువ్వాడ అనుచరులను పీఎస్ బయటే అడ్డుకున్నారు. తమను లోపలికి పంపించాలంటూ దువ్వాడ అనుచరులు పోలీసులతో తీవ్ర వాగ్వాదానికి, తోపులాటకు దిగారు. అయినప్పటికీ పోలీసులు వెనక్కి తగ్గలేదు. దువ్వాడ శ్రీనివాస్‌తో పాటు దివ్వెల మాధురి, వారి అడ్వొకేట్‌ను మాత్రమే పోలీస్ స్టేషన్ లోపలికి అనుమతించారు. మిగిలిన వారందరినీ బయటే నిలిపివేశారు. ప్రస్తుతం పోలీసులు దువ్వాడ శ్రీనివాస్‌ను విచారిస్తున్నారు.

## ప్రజా ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రోగ్రెస్ రిపోర్టులు

రిపోర్టులా ఈ ప్రోగ్రెస్ రిపోర్టులు ఉండాలన్నారు. 7 శ్వేత పత్రాలతో పాటు... మరో 3 ముఖ్యమైన అంశాలపై ప్రోగ్రెస్ రిపోర్టుల విడుదల చేయాలని నిర్ణయించారు. ప్రోగ్రెస్ రిపోర్టుల విడుదలపై మంత్రులు, అధికారులతో క్యాంపు కార్యాలయంలో ఆదివారం ముఖ్యమంత్రి సమీక్షించారు. రెండేళ్ల క్రితం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, పోలవరం ప్రాజెక్టు, రాజధాని అమరావతి, విద్యుత్ రంగం, శాంతి భద్రతలు, మైనింగ్, ఎక్సైజ్ రంగాలపై ముఖ్యమంత్రి శ్వేత పత్రాలు విడుదల చేశారు. గత ప్రభుత్వంలో విధ్వంసమైన రాష్ట్రాన్ని రెండేళ్లలో వికాసం వైపు ఎలా తీసుకెళ్లింది... రాష్ట్రం అన్ని రంగాల్లో ఎంతలా పురోగతి సాధించింది... వంటి అంశాలను తాజా ప్రోగ్రెస్ రిపోర్టులో పొందుపరచాలని ముఖ్యమంత్రి చెప్పారు. రెండేళ్లలో చాలా శాఖల్లో ఎన్నో మార్పులు తీసుకువచ్చామని, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, గవర్నెన్స్‌లో తెచ్చిన సంస్కరణలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వాన్ని ఎలా గాడిలో పెట్టామో చెప్పడంతో పాటు ఫేక్ న్యూస్‌కు చెక్ పెట్టడమే ప్రోగ్రెస్ రిపోర్టుల ఉద్దేశమన్నారు. నాటి 7 శ్వేత అంశాలతో సహా ఈసారి కొత్తగా డెవలప్మెంట్, గవర్నెన్స్, వెల్ఫేర్ అంశాలపైనా రిపోర్టులు విడుదల చేయాలని సీఎం స్పష్టం చేశారు. అగ్రికల్చర్, ఇండస్ట్రీస్, ఇన్ఫ్రాస్ట్రక్చర్, టూరిజం అంశాలతో 'డెవలప్మెంట్' ప్రోగ్రెస్ రిపోర్ట్... ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్తగా తెచ్చిన పాలసీలు, అనుసరించిన విధానాలు, చేపట్టిన సంస్కరణలతో 'గుడ్ గవర్నెన్స్' ప్రోగెస్ రిపోర్ట్... సంక్షేమం, పీ4 వంటి వాటితో 'వెల్ఫేర్ ▪ ఎంపవర్మెంట్' ప్రోగ్రెస్ రిపోర్ట్ ఈసారి విడుదల చేయనున్నారు. వీటిలో ఫైనాన్స్, డెవలప్మెంట్, వెల్ఫేర్, గవర్నెన్స్... ఈ 4 అంశాలకు సంబంధించిన ప్రోగ్రెస్ రిపోర్టును ముఖ్యమంత్రి విడుదల చేస్తారు. 6 పేపర్లు మంత్రులు రిలీజ్ చేసిన తర్వాత... మిగిలిన 4 పేపర్లు ప్రజల ముందుంచాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. జూలై 18కల్లా మొత్తం అన్ని రిపోర్టులు విడుదల చేసేలా ప్రణాళికను సిద్ధం చేయాలని సీఎం సూచించారు. ఇవన్నీ విడుదల చేసిన తర్వాత... అన్నీ కలిపి పుస్తక రూపంలో తీసుకురావాలని సీఎం ఆదేశించారు. ప్రతీ ఏడాది ప్రోగ్రెస్ రిపోర్టులు తప్పనిసరిగా ఇవ్వాలని ఈ సందర్భంగా చెప్పారు. ప్రోగ్రెస్ రిపోర్ట్‌లో ముందుగా సోమవారం విద్యుత్ రంగంపై ప్రోగ్రెస్ రిపోర్ట్ విడుదల చేయనున్నారు. మంత్రులు పయ్యావుల కేశవ్, పొంగూరు నారాయణ, అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, గొట్టిపాటి రవికుమార్, నిమ్మల రామానాయుడు, కొల్లు రవీంద్ర, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, పలువురు అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. సీఎస్ సాయి ప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు.

## 10 సూత్రాల అమలు.. సీఎం చంద్రబాబు సమక్షంలో కీలక ఒప్పందం

శాతం వృద్ధిరేటును సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని స్పష్టం చేశారు. 2014–19 మధ్య కాలంలో 13.5 శాతం సగటు వార్షిక వృద్ధి రేటును (సీఏజీఆర్) సాధించామని, అయితే గత ఐదేళ్లలో వివిధ కారణాల వల్ల అది 11 శాతానికి పరిమితమైందని విశ్లేషించారు. ఇప్పుడు నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేందుకు ప్రత్యేక వ్యూహంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ ఒప్పందంలో భాగంగా రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ), వృద్ధిరేటు సాధనలో పది సూత్రాల మిషన్ సెల్స్‌ను ఏర్పాటు చేసి, వాటి పర్యవేక్షణ బాధ్యతలను ఐఎఫ్ఎంఆర్ చూస్తుంది.

తొలిదశలో జీరో పావర్టీ (పేదరిక నిర్మూలన), వాటర్ సెక్యూరిటీ (జల భద్రత), డీప్ టెక్నాలజీ మిషన్లపై ఐఎఫ్ఎంఆర్ ప్రభుత్వంతో కలిసి పనిచేయనుంది. క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి, విధానపరమైన సూచనలు అందించడంతో పాటు, వినూత్న పద్ధతులను సిఫారసు చేస్తుంది. ఈ పది సూత్రాల అమలును పర్యవేక్షించేందుకు ప్రభుత్వం రాష్ట్రస్థాయి కమిటీతో పాటు, మిషన్ వర్కింగ్ గ్రూపులను కూడా ఏర్పాటు చేయనుంది.

రాష్ట్రంలోని అన్ని రంగాల అభివృద్ధికి డీప్ టెక్‌ను అనుసంధానం చేస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. ఏఐ స్కిల్లింగ్, డ్రోన్ మ్యాపింగ్, ఆటోమొబైల్, మెటల్స్, స్టీల్, సెమీ కండక్టర్స్, రక్షణ రంగాల్లో కీలక ప్రాజెక్టులు రాష్ట్రానికి వస్తున్నాయని గుర్తుచేశారు. ఏఐ, క్వాంటం టెక్నాలజీలను సైతం రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, కేఆర్ఈఏ, ఐఎఫ్ఎంఆర్ ప్రతినిధులు, ప్రణాళికా విభాగం ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌కు భారీ వర్ష సూచన.. ఉద్యోగులకు, విద్యార్థులకు పోలీసుల కీలక అడ్వైజరీ

తెలంగాణ

తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరికల నేపథ్యంలో సైబరాబాద్ పోలీసులు అప్రమత్తమయ్యారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీ, నీటి నిల్వ సమస్యలను నివారించేందుకు గాను కీలక సూచనలు జారీ చేశారు. సైబరాబాద్ పరిధిలోని కంపెనీలు, ఇతర కార్యాలయాలు, విద్యాసంస్థలు సోమవారం నుంచి సాయంత్రం 3:30 గంటల నుంచే ఉద్యోగులను, విద్యార్థులను విడతల వారీగా ఇళ్లకు పంపాలని సూచించారు.

భారత వాతావరణ శాఖ కథనం ప్రకారం, రాష్ట్రంలో జూన్ 27 వరకు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో జూన్ 24 వరకు ఈదురుగాలులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. ఈ నేపథ్యంలో పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

గతంలో భారీ వర్షాల కురిసిన సమయంలో గచ్చిబౌలి, మాదాపూర్, హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి ప్రాంతాల్లో తీవ్రమైన ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడి, వాహనదారులు గంటల తరబడి రోడ్లపైనే చిక్కుకుపోయారు. ఈ చేదు అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ఈసారి అలాంటి ఇబ్బందులు పునరావృతం కాకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఉద్యోగులందరూ ఒకేసారి కార్యాలయాల నుంచి బయటకు రావడం వల్ల కలిగే రద్దీని నివారించేందుకే ఈ అడ్వైజరీ జారీ చేసినట్లు పేర్కొన్నారు.

సోమవారం మధ్యాహ్నం వరకు నగరంలో భారీ వర్షం నమోదు కానప్పటికీ, రానున్న రోజుల్లో వర్ష తీవ్రత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రజలు అనవసర ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని, నీరు నిలిచిన ప్రాంతాల్లో ప్రయాణించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

## - విచారణకు వర్చువల్‌గా హాజరైన అల్లు అర్జున్

హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన కేసులో సినీనటుడు అల్లు అర్జున్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా న్యాయమూర్తి ఎదుట విచారణకు హాజరయ్యారు. తనకు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని ఆయన కోర్టును అభ్యర్థించారు. ఇందుకు కోర్టు అనుమతించడంతో వర్చువల్‌గా విచారణకు హాజరయ్యారు. ఈ కేసుకు సంబంధించి ఇవాళ కోర్టుకు హాజరుకావాలని 19 మంది నిందితులకు ఇటీవల నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో నిందితులంతా న్యాయమూర్తి ఎదుట హాజరై బాండ్లపై సంతకాలు చేశారు. అనంతరం కేసు విచారణను న్యాయమూర్తి జులై 6కి వాయిదా వేశారు.

ఈ కేసులో అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు ఏ11 గా చేర్చారు. ఏ1 నుంచి ఏ10 వరకు సంధ్య థియేటర్ యాజమాన్యాన్ని నిందితులుగా పేర్కొన్నారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే 23 మంది నిందితులపై ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు.

అసలేం జరిగింది? : 2024 డిసెంబర్ 4న బెనిఫిట్ షో కోసం సంధ్య థియేటర్ వద్ద వేలాది మంది అభిమానులు, ప్రేక్షకులు గుమిగూడారు. అదే సమయంలో హీరో అల్లు అర్జున్ స్వయంగా థియేటర్‌కు వస్తున్నారనే సమాచారంతో ఒక్కసారిగా అక్కడ వాతావరణం అదుపు తప్పింది. అభిమానులు ఒకేసారి లోపలికి దూసుకెళ్లేందుకు ప్రయత్నించడంతో ఘోరమైన తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో థియేటర్ లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించిన రేవతి అనే మహిళ ఊపిరాడక అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, ఆమె కుమారుడు శ్రీతేజ తీవ్ర గాయాల పాలయ్యాడు.

ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసుకున్న చిక్కడపల్లి పోలీసులు సమగ్ర దర్యాప్తు చేపట్టారు. థియేటర్ వద్ద భద్రతా లోపాలు, ముందస్తు అనుమతులు, జనం రద్దీని నియంత్రించడంలో విఫలమవడం వంటి అంశాలపై ఆధారాలు సేకరించారు. ఈ కేసులో 23 మందిని నిందితులుగా చేరుస్తూ నాంపల్లి కోర్టులో పోలీసులు ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. భద్రతా ప్రమాణాలు పాటించడంలో నిర్లక్ష్యం వహించినందుకు గానూ సంధ్య థియేటర్ యాజమాన్యాన్ని ప్రధాన నిందితులుగా చేర్చారు.

జనం భారీగా తరలివచ్చే అవకాశం ఉందని తెలిసి కూడా సరైన జాగ్రత్తలు, ముందస్తు సమాచారం లేకుండా థియేటర్‌కు రావడం ద్వారా తొక్కిసలాటకు కారణమయ్యారనే ఆరోపణలతో హీరో అల్లు అర్జున్‌ను ఏ–11గా పోలీసులు కేసులో చేర్చారు. పోలీసులు సమర్పించిన ఛార్జ్‌షీట్‌ను పరిశీలించిన నాంపల్లి కోర్టు, ఈ కేసులో ప్రాథమిక ఆధారాలను బట్టి మొత్తం 23 మంది నిందితులకు సమన్లు జారీ చేసింది. సోమవారం నాడు నిందితులంతా తప్పనిసరిగా కోర్టుకు వ్యక్తిగతంగా హాజరు కావాలని ఇటీవల స్పష్టం చేసింది. దీంతో నేడు అల్లుఅర్జున్ ఆన్‌లైన్‌లో విచారణకు హాజరు కాగా, మిగతా నిందితులంతా వ్యక్తిగతంగా హాజరయ్యారు.

## మెగాస్టార్ చిరంజీవిని కలిసిన తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు, మెగాస్టార్ చిరంజీవిని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు కలిశారు. చిరంజీవి నివాసానికి వెళ్లిన రాంచందర్ రావు... ఆయనతో భేటీ అయ్యారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం విజయవంతంగా 12 ఏళ్ల పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ దేశవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మక 'మహా జన్ సంపర్క్ అభియాన్' నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా సమాజంలోని వివిధ రంగాల ప్రముఖులను కలిసి మోదీ ప్రభుత్వ విజయాలను వివరిస్తున్నారు. ఈ క్రమంలోనే రామచందర్ రావు.. మెగాస్టార్‌ను కలిసి కేంద్ర ప్రభుత్వ ప్రగతికి సంబంధించిన ఒక స్పెషల్ బుక్, బ్రోచర్లను అందజేశారు.

దాదాపు అరగంటకు పైగా సాగిన ఈ సమావేశంలో దేశ ఆర్థిక పురోగతి, సాంస్కృతిక పునరుజ్జీవనం, వినోద రంగం ఎదుర్కొంటున్న ప్రస్తుత పరిణామాలపై ఇరు ప్రముఖుల మధ్య ఆసక్తికర చర్చ సాగినట్లు సమాచారం. అయితే ఈ భేటీ కేవలం మర్యాదపూర్వకమైనదేనని, ప్రభుత్వ 12 ఏళ్ల విజయాల బుక్‌లెట్‌ను అందించడానికే కలిశామని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి.

బీజేపీ నేతలు దీనిని క్యాజువల్ మీటింగ్ అంటున్నప్పటికీ, సోషల్ మీడియా నెటిజన్లు మాత్రం ఊరుకోవడం లేదు. గతంలో కేంద్ర

# మున్సిపల్ కాంటాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి- సిఐటియు

## సిఐటియు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బీవీకి వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

ఎమ్మిగనూరు ,(కింగ్ )
మున్సిపల్ కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జే నాగరాజు, కే ఇస్మాయిల్, నాయకులు బి కేసన్న, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి రాముడు డిమాండ్ చేశారు. సోమవారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మున్సిపల్ రంగంలో 14 రకాల సేవలను ప్రైవేటీకరణ చేయడానికి కూటమి ప్రభుత్వం జీవోలు 975, 673 తక్షణమే రద్దు చేయాలని మున్సిపల్ ఆఫీస్ ముందు ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. డిమాండ్ల పత్రం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి కి, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి కి ఇవ్వడం జరిగింది.
ఈ సందర్భంగా మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు జే నాగరాజు కే ఇస్మాయిల్ బి కేసన్న సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి రాముడు మాట్లాడుతూ మున్సిపల్ రంగంలో 20 సంవత్సరముల నుండి పారిశుద్ధ్య కార్మికులు చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారని అన్నారు. వీరిని రాష్ట్ర ప్రభుత్వం దేశభక్తులుగా పొగుడుతున్నారని కానీ ఆచరణలో రాజకీయ



పార్టీలు ప్రతి ఎన్నికల సమయంలో మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను మా ప్రభుత్వం వస్తే మిమ్మల్ని పర్మిట్ చేస్తామని కాంగ్రెస్ వైసీపీ ప్రభుత్వం ప్రస్తుతం ప్రస్తుతం కూటమి ప్రభుత్వం హామీలు ఇచ్చినారని అన్నారు. కానీ నేడు మున్సిపల్ రంగంలో 14 రకాల సేవలు కార్మికులకు నష్టం చేసే విధంగా కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు చేయడం సరైనది కాదన్నారు. హైకోర్టు తీర్పు ప్రకారం మున్సిపల్ కాంటాక్ట్ కార్మికులను అవుట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని హైకోర్టు తీర్పునిచ్చిన విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరైనది కాదన్నారు .కాబట్టి తక్షణమే కూటమి ప్రభుత్వం మున్సిపల్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని హైకోర్టు తీర్పును గౌరవించాలని కనీస వేతనం 32 వేల రూపాయలు ఇవ్వాలని, గ్రాట్యూటీ పెన్షన్ సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్స్, అలాగే 62 సంవత్సరములు సర్వీసును కొనసాగించాలని, వారసత్వ హక్కు కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని తదితర డిమాండ్లపై దాదాపు 20 సంవత్సరముల నుండి ఉద్యమాలు చేస్తున్నామని మా యొక్క న్యాయమైన సమస్యలను కూటమి ప్రభుత్వం పరిశీలించి కార్మికులకు నష్టం చేసే జీవోలను తక్షణమే రద్దు చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ప్రభుత్వాన్ని కోరింది . ఈ ధర్నా కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు యు లక్ష్మన్న, కే కాజా ,బి రంగస్వామి, బి మునీంద్ర, రవి, ఆనందు ,ఈరన్న, శివ, పల్లవి, రాజు ,ఉరుకుందు, అభిషేర్, ఇమ్మానియేలు మున్సిపల్ కార్మికులు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు



# 'మరీచిక'(అమెజాన్ ప్రైమ్) మూవీ రివ్యూ!

తెలుగు తెరపై కథానాయికలుగా అనుపమా పరమేశ్వరన్ – రెజీనా ఇద్దరూ తమ ప్రతిభను నిరూపించుకున్నవారే. ఇక 'బేబీ' సినిమాతో విరాజ్ అశ్విన్ మంచి క్రేజ్ ను సంపాదించుకున్నాడు. అలాంటి ఈ ముగ్గురూ ప్రధానమైన పాత్రలను పోషించిన సినిమానే 'మరీచిక'. సతీశ్ కాశెట్టి దర్శకత్వం వహించిన ఈ సినిమా, మే 29వ తేదీన థియేటర్లలో విడుదలైంది. మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్ జోనర్లో నిర్మితమైన ఈ సినిమా, ఈ నెల 19వ తేదీ నుంచి 'అమెజాన్ ప్రైమ్' లో స్ట్రీమింగ్ అవుతోంది.

# చంద్రబాబు పర్యటనలో పశ్చిమ ప్రాంత హామీలు నెరవేర్చాలి... కాంగ్రెస్ పార్టీ

## పశ్చిమ ప్రాంత అభివృద్ధికి నిధులు అధిక మొత్తంలో కేటాయించాలి

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోసం కాసిం వలి

ఎమ్మిగనూరు ,(కింగ్ )
కర్నూలు జిల్లాలో పర్యటనలో ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు పశ్చిమ ప్రాంత అభివృద్ధికి నిధులు విడుదల చేసి ప్రాజెక్టులో యువతకు ఉద్యోగాలు రైతులకు సాగునీటి ,తాగునీటి పరిశ్రమలు నెలకొల్పుటకు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ కోఆర్డినేటర్ కాసిం వలి పేర్కొన్నారు. సోమవారం స్థానిక కార్యకర్తల సమావేశం నిర్వహించారు. పశ్చిమ ప్రాంతంలో వేదవతి, గుండ్రేవుల ప్రాజెక్టులపై ఊసేలేదన్నారు. అలాగే పరిశ్రమలు నెలకొల్పి యువతకు పెద్దవత్తున ఉద్యోగాలు ఇవ్వాలని, రైతులకు యూరియా సచివాలయాల ద్వారా సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. కరువు ప్రాంతమైన పశ్చిమ ప్రాంతంలో విద్యాసంస్థలు అదనంగా ఏర్పాటు చేసి విద్యార్థుల వలసలను ఆపాలన్నారు. ఎస్సీ ,బీసీ వసతి గృహాలు కస్తూర్బా గురుకుల మోడల్ స్కూల్లో సీట్లు పెంచి, విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు పర్యటనలో అనేక సంక్షేమ పథకాలలో భాగంగా జిల్లాకు అభివృద్ధికి నిధులు భారీగా



కేటాయించాలని తెలిపారు. పశ్చిమ ప్రాంతంలో కరువుతో వలసలు పోతున్నారని ఆ వలసలు ఆపుటకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు.బిసి ,ఎస్సీ ,ఎస్టీ కార్పొరేషన్ రుణాలు యువతకు వ్యాపారులకు విడుదల చేయాలన్నారు. పశ్చిమ ప్రాంత అభివృద్ధికి సహకరించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు విరేష్ యాదవ్, షబ్బీర్ దేశాయ్, కసిం ,ముస్తఫా, నరసప్ప, రఫిక్, అబ్దుల్ రహమాన్,అజయ్ పాల్గొన్నారు

# తక్కువ నీటితో పండే వంటలు సాగు చేయాలి

## రైతులకు సూచనలు చేస్తున్న వ్యవసాయ అధికారులు

ఎమ్మిగనూరు ,(కింగ్ )
తక్కువ నీటితో పండే పంటలు సాగు చేయాలని వ్యవసాయ సహాయ సంచాలకులు మహమ్మద్ ఖాద్రి, మండల వ్యవసాయ అధికారి శివశంకర్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని వెంకటాపురంలో



రైతన్న మీకోసం వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా రైతులకు తక్కువ నీటితో పండే పంటలు ఎంచుకోవాలి.సూక్ష్మ సాగు పద్ధతులు పాటించాలి.వర్షపు నీటి నిల్వచేసేలా ఫారం పాండ్లను నిర్మించుకోవాలి.ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా నేల తేమను నిల్వ ఉంచడం. ఈ ఖరీఫ్ సీజన్ కి ఎల్ నినో వర్షాభావం ఉంటుంది కాబట్టి కంది పంట, ఇంటర్ క్రాపింగ్, మిక్స్ క్రాపింగ్ పంటలు వేసుకోవాలి. ఞూాూ×మీా 2.0 యాప్ ద్వారా మాత్రమే రైతులకు యూరియా డిఏపి అందజేయబడును అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపీఈఓ అనూష , ఏ ఈ ఓ రసూల్, రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ బుట్ట రేణుక జన్మదిన వేడుకలు

## జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న వైసిపి కార్యకర్తలు

ఎమ్మిగనూరు ,(కింగ్ )
హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ లోని ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలకు ధైర్యసాహసాల చిహ్నంగా, సేవాధర్మానికి మార్గదర్శిగా నిలిచిన మా అభిమాన నేత, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక కి వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశాము. ఆ పరమేశ్వరుని ఆశీస్సులతో మిమ్మల్ని సంపూర్ణ ఆరోగ్యం, దీర్ఘాయువు, అఖండ ఆనందం ఆశీర్వదించాలని కోరుకుంటున్నాం. సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మీకు, మన నాయకుడు పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి అండదండలతో, సేవాపథం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షిస్తున్నాం.మీ అంకిత భావం, ప్రజల పట్ల చూపించే ప్రేమే మీకు విజయాలు వరంగా వస్తున్నాయి.



భవిష్యత్తులో మీరు మరిన్ని ఉన్నత పదవులు అందుకోవాలని, ఇలాంటి పుట్టినరోజులు ప్రజల మధ్య ఎంతో గౌరవంతో, ఘనతతో జరుపుకుంటూ ఉండాలని మనసారా ప్రార్థిస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు, మాజీ కౌన్సిలర్ కోరిశెట్టి మాల మధుబాబు,జిల్లా చేనేత హస్త కళ అధ్యక్షుడు చేనేత మల్లి, జిల్లా మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ మహబూబ్ బేగ్, జిల్లా సోషల్ మీడియా వైస్ ప్రెసిడెంట్ షేక్ చాంద్,5వ వార్డు ఇన్చార్జ్ ఇబ్రహీం, జిల్లా సోషల్ మీడియా కార్యవర్గ సభ్యుడు ముల్లా ఆసిఫ్ ,సోమల్ గూడూరు రాఘవేందర్ రెడ్డి,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గంనాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బిల్ కలెక్టర్గా ట్రాన్స్ జెండర్..!



మద్దికెర/ కర్నూలు ,(కింగ్ )
మద్దికెర గ్రామానికి చెందిన ట్రాన్స్ జెండర్ సలోనికి స్థానిక పంచాయతీ కార్యాలయంలో కాంట్రాక్టు ఉద్యోగ అవకాశం కల్పించారు. సలోని గత కొన్నేళ్ల కిందట హిజ్రాగా మారిపోయారు. తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని జిల్లా అధికారులను కోరగా.. పంచాయతీ కార్యాలయంలో తాత్కాలిక బిల్ కలెక్టర్గా నియమించారు. ట్రాన్స్ జెండర్లకు ప్రభుత్వం ఉపాధి కల్పిస్తుండటంతో ఆమె హర్షం వ్యక్తం చేశారు.

# జలధార - జలహారతి కార్యక్రమం కింద జిల్లాలో చేపట్టిన పనులను జూన్ నెలాఖరులోగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

కాకినాడ ,(కింగ్ )

జలధార – జలహారతి కార్యక్రమం కింద జిల్లాలో చేపట్టిన పనులను జూన్ నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు.

సోమవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్.. అసిస్టెంట్ కలెక్టర్ ప్రియా, పంచాయతీ, డ్వామా, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్, పంచాయతీరాజ్ ఇతర శాఖల జిల్లాస్థాయి అధికారులతో కలిసి క్షేత్రస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. జలధార – జాల హారతి కింద చేపట్టిన చెరువులు, ఇరిగేషన్ పనుల పురోగతి, ఉపాధి పని దినాలు, పాజిటివ్ పబ్లిక్ పర్ఫెక్షన్, పీఎంఏజీవై, పంచాయతీరాజ్ పనులు, ఓహెచ్ఎస్ఆర్ఎస్, జేజేఎం పనులు, మనబడి మన భవిష్యత్తు ప్రతిపాదనలు ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్ అన్ని మండలాల ఎంపీడీవోలు ఇతర శాఖల అధికారులతో ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సమీక్షించారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.. జిల్లాలో జలధార – జలహారతి కింద 1279 పనులు మంజూరు చేయగా ఇప్పటివరకు 1109 పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. వివిధ దశలో ఉన్న మిగిలిన పనులపై ప్రత్యేక దృష్టి పెట్టి పనులను వేగవంతం చేసి, జూన్ నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో సానుకూల దృక్పథాన్ని పెంపొందించేందుకు అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం పని దినాల సంఖ్య లక్ష్యం అన్ని మండలాలు నూరు శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఉన్న కొద్ది రోజుల్లో సాధ్యమైనంత వరకు ఎక్కువ పని దినాలు నమోదైలా కృషి చేయాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ కింద చేపట్టిన వివిధ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టి మంజూరైన పనులన్నిటిని గ్రౌండ్ పూర్తి చేయాలన్నారు. కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, విలేజ్ హెల్త్ క్లినికల్ ఇతర పనులపై ప్రత్యేక దృష్టి పెట్టి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

సమావేశంలో జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, డ్వామా పీడీ ఎస్. మధుసూధన్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎండీ మతిన్, పంచాయతీరాజ్ ఎస్ఈ ఎవీఎస్. శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఈఈ శేషగిరిరావు, స్వర్ణ గ్రామ,వార్డు అధికారి జె.వేణుగోపాల్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఓటు పట్ల అప్రమత్తంగా ఉండాలి: గంటా

విశాఖపట్నం ,(కింగ్ )





ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్.ఐ.ఆర్.) పట్ల ప్రతి ఒక్క కార్యకర్త అప్రమత్తంగా ఉండాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఎంవీపీ కాలనీ క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని మండల, వార్డు అధ్యక్ష, కార్యదర్శులు, ముఖ్య నాయకులతో వివిధ అంశాలపై సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొంగ ఓట్లు ఉంచాలన్న వైసీపీ నాయకుల ప్రయత్నాలను అడ్డుకోవాలని, అదే సమయంలో నిజమైన ఓటు తీసేయకుండా జాగ్రత్త పడాలన్నారు. ప్రతి ఓటు ఎంత ముఖ్యమో చెబుతూ.. 1989 ఎన్నికల్లో 9 ఓట్లతో అనకాపల్లి ఎంపీగా పెతకంశెట్టి అప్పలనరసింహం ఓటమి, ఇటీవల తమిళనాడు ఎన్నికల్లో ఎమ్మెల్యే ఒకే ఒక్క ఓటుతో సాధించిన గెలుపును ఉదహరించారు. సక్రమంగా పని చేయని బి.ఎల్.ఓ.ల గురించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తానన్నారు. 30 న మెగా జాబ్ మేళా,ఈనెల 30 న పీఎం పాలెం సాంకేతిక ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా గురించి గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని గంటా కోరారు. భీమిలిలో ఐటీ, టూరిజం, హౌసింగ్ తదితర ప్రాజెక్టులు రానున్న నేపథ్యంలో ఉద్యోగ కల్పనపై యువతలో చాలా అంచనాలున్నాయని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగాల కోసం అడుగుతున్న వారందరూ మెగా జాబ్ మేళా అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రధానమైన అన్ని కంపెనీలు ఈ మేళాలో పాల్గొంటున్నాయని వెల్లడించారు. పార్టీ తరపున అందరూ తమ ప్రాంతాలకు చెందిన యువతకు మేళా గురించి తెలియజేయాలని అన్నారు. 2 ఏళ్ల విజయాన్ని ఇంటింటికీ చెప్పాలి.రెండేళ్ల కూటమి ప్రభుత్వ అభివృద్ధిని, సంక్షేమాన్ని ప్రతి ఇంటికి వివరించాలని గంటా అన్నారు. 45 రోజుల పాటు ఇంటింటికీ తిరిగి కరపత్రాలు ఇవ్వడంతో పాటు సాధించిన విజయాలు తెలియజేయాలన్నారు. ఈ నెల 25 న భీమిలి మండలం అన్నవరం గ్రామం నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని చెప్పారు. పార్టీ కార్యనిర్వహక అధ్యక్షుడు నారా లోకేష్ ఈ ఇంటింటి ప్రచారం గురించి కాన్ఫరెన్స్ కాల్స్ లో పార్టీ శ్రేణులను కార్యోన్ముఖుల్ని చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రతి గ్రామంలో రోజూ 30 ఇళ్లకు వెళ్లి, రెండేళ్ల పాలనపై వారి అభిప్రాయాలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, పార్టీ నేతలు చిక్కాల విజయ్ బాబు, కసిరెడ్డి దామోదరరావు, పిల్లా వెంకట్రావు, తాత్రాజు అప్పారావు, సరగడ అప్పారావు, కోరాడ రమణ, గాడు చిన్ని కుమారి లక్ష్మి, తమ్మిన సూరిబాబు, జీరు సత్యం, మామిడి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# 31వ వార్డులో డ్వాక్రా బజార్ భవనంలో కళ్యాణ మండపం మొదటి అంతస్తు నిర్మాణానికి 98.75 లక్షల వ్యయంతో శంకుస్థాపన చేసిన

## ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం ,(కింగ్ )

విశాఖ దక్షిణ నియోజకవర్గం 31వ వార్డు పరిధిలోని డ్వాక్రా బజార్ భవనం వద్ద కళ్యాణ మండపం మొదటి అంతస్తు నిర్మాణ పనులకు దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు రూ.98.75 లక్షల వ్యయంతో చేపడుతున్న ఈ నిర్మాణం పూర్తయిన అనంతరం స్థానిక ప్రజలకు వివిధ సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. డిసెంబర్ నెలలోపు నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన అన్ని ప్రధాన హామీలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.ఇప్పటికే దాదాపు 90 శాతం హామీలను అమలు చేశామని, మిగిలిన పనులను కూడా వేగవంతంగా పూర్తి చేసి ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమన్వయం చేస్తూ దక్షిణ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు ,మాజీ డిప్యూటీ మేయర్ గోవింద్ రెడ్డి ,స్థానిక ఈ ఈ వెంకటేశ్వరరావు , టిడిపి సీనియర్ నేత శ్రీమతి



వానపల్లి గాయత్రి , స్టేట్ డైరెక్టర్ స్థానిక జనసేన వార్డు అధ్యక్షులు శ్రీమతి రూప, కూటమి శ్రేణులు చందు , శ్రీమతి హేమలత , శ్రీమతి హారిక , కూటమి పార్టీ కూటమి ఇన్చార్జి డాక్టర్ మద్రివేముల శ్రీనివాస్ , ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, స్థానిక వార్డు నాయకులు, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ గణబాబు చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) చెక్కుల పంపిణీ

విశాఖపట్నం ,(కింగ్ )

నిరుపేదల ఆరోగ్య రక్షణకు ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) ఎంతగానో దోహదపడుతుందని పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ గణబాబు పేర్కొన్నారు. సోమవారం వారి కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన పలువురు లబ్ధిదారులకు మొత్తం రూ. 3,12,831, విలువైన చెక్కులను ఎమ్మెల్యే గణబాబు అందజేశారు



# శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి 13 వ వార్షిక కళ్యాణం మహోత్సవం

విశాఖపట్నం ,(కింగ్ )

శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దత్తత దేవాలయం అగు శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి దేవాలయం అంబికాబాగ్ మహారాణిపేట వద్ద శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి 13 వ వార్షిక కళ్యాణం పురస్కరించుకొని తేదీ 23-6-2026 జేష్ఠ శుద్ధ నవమి తో ప్రారంభమై 29-6-2026 జేష్ఠ శుద్ధ పౌర్ణమి వరకు ఉదయం మరియు సాయంత్రం పూజాదికాలు నిర్వహింపబడును.



వివరములు :-

23-6-26 సాయంత్రం : అంకురార్పణము

24-6-26 ఉదయం : ధ్వజారోహణము

సాయంత్రం : విశేష హోమములు

25-6-26 ఉదయం :అష్టోత్తరకళాషాభిశేఖం

సాయంత్రం :శ్రీ స్వామి వారి వార్షిక కళ్యాణం

26-6-26

సాయంత్రం : మహాశాంతి హోమం

27-6-26

ఉదయం :చక్ర స్నానం

మధ్యాహ్నం :పూర్ణా హతి

సాయంత్రం :ధ్వజా అవరోహణము

29-6-26

సాయంత్రం :ద్వాదశి ప్రదిక్షణలు, పుష్ప యాగం, పవలింపు సేవ మొదలగు కార్యక్రమములు నిర్వహింపబడును కావున పురప్రజలు, పరిసర ప్రాంత వాసులు , స్థానిక భక్తులు యావన్మంది శ్రీ స్వామి వారి కళ్యనోత్సవములలో పాల్గొని స్వామి వారి కృపా కటాక్ష వీక్షణములకు పాత్రులు కావలిసినదిగా కోరడమైనది.

# రైతన్న మీకోసం కార్యక్రమం ప్రారంభించిన ఏఎంసి.చైర్మన్ ముఖి. సూర్యనారాయణ.

సాలూరు ,(కింగ్ )

పాచిపెంట మండలంలో గల మాతూరు గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖి నారాయణ పాల్గొన్నారు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ రాష్ట్రంలోనూ ప్రతి గ్రామంలో ప్రతి ఇంటింటికీ రైతన్న మీకోసం అనే కార్యక్రమంలో నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి వారు అనురాధ పండ మాట్లాడుతూ రైతులకు అన్నదాత సుఖీభవ పీఎం కిషన్ నిధులు జమ గురించి తెలియజేశారు.ఖరీఫ్ లో రాబోయే ఎల్ నినో గురించి తెలియజేశారు. ఎల్ నినో పి దృష్టిలో పెట్టుకొని రైతులు తక్కువ వర్షపాతం నకు అనుకూలమయ్యే పంటలను పండించాలని కోరారు. అలాగే నేడు ప్రస్తుతం అమలు అవుతున్న ఏపీ ఎయిమ్స్ 2.0 యాప్ ద్వారా ఎరువుల పంపిణీ గురించి రైతులకు



తెలియజేశారు. రైతులు తమ గ్రామంలో రైతు సేవ కేంద్రంలో గ్రామస్థాయి వ్యవసాయ సహాయకులు ద్వారా ఏపీ ఎయిమ్స్ యాప్ నుండి ఎరువులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు కొర్ర గోపాలకృష్ణ మరియు రైతులు పాల్గొన్నారు.

# మన ఓట్లు కాపాడుకోవాలి..

## సర్ ద్వారా వైసీపీ ఓట్లు తొలగించే కుట్ర జరుగుతుంది..

## వైసిపి ఓటును తీసేసేలా టిడిపి నాయకులు ప్రయత్నిస్తున్నారు.

ముఖ్యంగా ముస్లిం ఓట్లను తొలగించడమే వారి లక్ష్యం..

వైఎస్ఆర్సిపి నాయకులు జాగ్రత్తగా ఉండాలి..

వైసీపీకి చెందిన ఓట్లను కాపాడుకోవాలి..

ఓటు ఒకసారి తీసివేస్తే, మళ్లీ చేర్చడం చాలా కష్టం..

డబుల్ ఓట్లు పైన అభ్యంతరం తెలపాలి..

మదనపల్లి నియోజకవర్గ ముఖ్య నాయకులతో..

రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సమావేశం..

హాజరైన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి..

మదనపల్లి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహ్మద్..

మాజీ ఎమ్మెల్సీ బి నరేష్ కుమార్ రెడ్డి..- మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ మనూజ రెడ్డి..- మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్లు జింక వెంటా చలపతి, నూర్ అజాం..- బీసీ కమిషన్ మాజీ సభ్యులు శేషాచలపతి నాయుడు..- మదనపల్లి నియోజకవర్గ వైసిపి యూత్ అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి..- మదనపల్లి పట్టణ, మూడు మండలాల వైసీపీ ముఖ్య నాయకులు..

కన్వీనర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు.



మదనపల్లి ,(కింగ్ )

వైయస్ఆర్ సీపీకి చెందిన ప్రతి ఓటును కాపాడుకోవాలి, మన ఓట్లను తొలగించేలా టిడిపి నాయకులు కుట్ర పన్నుతున్నారు,స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( సర్)లో జాగ్రత్తగా ఉండాలని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సూచించారు. సోమవారం మదనపల్లి నియోజకవర్గంలోని రామసముద్రం, నిమ్మనపల్లి, మదనపల్లి రూరల్ మండలాలతో పాటు, మదనపల్లి మున్సిపాలిటీలోని వైసీపీకి చెందిన ముఖ్య నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల, పట్టణ కన్వీనర్లు, ఇతర ముఖ్య నాయకులతో ఎంపీ మిథున్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, మదనపల్లి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహ్మద్, మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్ కుమార్ రెడ్డి,మదనపల్లి మున్సిపల్ మాజీ చైర్పర్సన్ మనూజ రెడ్డి, బీసీ కమిషన్ మాజీ సభ్యులు శేషాచలపతి నాయుడు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్లు జింక వెంకటా చలపతి, నూర్ అజాం, మదనపల్లి నియోజకవర్గ వైసిపి యూత్ అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. తొలుత మదనపల్లి మున్సిపాలిటీలోని 35 వార్డులకు సంబంధించి మాజీ కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జ్ లు, తర్వాత నిమ్మనపల్లి మండలానికి సంబంధించి కన్వీనర్ శ్రీనివాసులు రెడ్డి, మాజీ మండల కన్వీనర్ ఆర్ ఐ రమణారెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు రెడ్డి శేఖర్ రెడ్డి, మదనపల్లి రూరల్ మండలంకు సంబంధించి కన్వీనర్ దండు కరుణాకర్ రెడ్డి, సిటిఎం మాజీ సర్పంచ్ ఆనంద పార్ధసారథి, మాజీ కన్వీనర్ బోర్వెల్ మహేష్, వెలుగు చంద్ర, బూత్ కమిటీ అధ్యక్షులు చిప్పిలి మల్లికార్జున రెడ్డి, కొత్తపల్లి మహేష్, చివరగా రామసముద్రం మండల సమావేశాన్ని కన్వీనర్ కేశవరెడ్డి, ఎంపీపీ రమణారెడ్డి, మాజీ కన్వీనర్ లు భాస్కర్ గౌడ్, వైసిపి ముఖ్యనేత అరికెల జయరామిరెడ్డి, నరసాపురం తిమ్మయ్య, రాధారెడ్డి, యూత్ అధ్యక్షులు బాలాజీలతో ప్రత్యేకంగా ఎంపీ సమావేశం అయ్యారు. గ్రామం,వార్డులో ఉంటున్న ప్రతి వైసిపి ఓట్లను కాపాడుకునేలా అతి జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా బిఎల్ఏలను అప్రమత్తం చేసి ఎక్కడ గాని ఓట్లు తీసివేయకుండా, మన ఓట్లను కాపాడుకునే బాధ్యత ప్రతి వైసిపి నాయకులు పైన ఉందని తెలియజేశారు. ప్రతి ఓటరు మూడు ఆధారాలు ఇచ్చి తమ ఓటును తిరిగి పొందాలని తెలిపారు. ఫారం 7 పేపర్ ను జాగ్రత్తగా పరిశీలించి, ఓట్లు ఉన్నాయా, తొలగించబడ్డాయా సరిచూసుకోవాలన్నారు. ఒకసారి ఓటర్ లిస్ట్ నుండి పేరు తొలగిస్తే తిరిగి పొందడం చాలా కష్టమన్నారు. చెప్పులు అరిగిపోయేంతవరకు విజయవాడకు తిరగాల్సి వస్తుందని ఎంపీ పేర్కొన్నారు. తెలియజేసిన పార్టీ నాయకులు ఎన్నో కుట్రలు పన్నుతున్నారని, వైసీపీ వారి ఓటును తొలగించి ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నట్లు తెలియజేశారు. వారి కంటే మనం జాగ్రత్తగా ఉండి ప్రతి ఓటును కాపాడుకోవాలని చెప్పారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉందని, ఈ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని టిడిపి నాయకులు వైసీపీకి చెందిన ముఖ్య నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సానుభూతిపరుల ఓట్లను తొలగించే ప్రమాదం ఉందని తెలిపారు. జడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచులుగా పోటీ చేసే అభ్యర్థులు వారి ఓట్లను కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. మనకి ప్రతి ఓటు ఇంపార్టెంట్ అని సూచించారు. సర్ కార్యక్రమం ఇక మూడు వారాలు మాత్రమే ఉందని, ఆలోపు ప్రతి వైసిపి నాయకుడు ఇదే పనిపై ఉండి ఓటును రక్షించుకోవాలని తెలియజేశారు. వార్డులు, గ్రామాల్లో ఉన్న ప్రతి వైసిపి ఓటు తెలుగుదేశం పార్టీ నాయకులకు బాగా తెలుసునని, వాటిని తొలగించి ఎన్నికల్లో గెలవాలని కుట్ర చేసే ప్రమాదం ఉందని చెప్పారు. ముఖ్యంగా వారి టార్గెట్ ముస్లిం ఓటర్లే అని, ప్రతి ముస్లిం ఇందులో అతి జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వైసీపీకి చెందిన కన్వీనర్లు, ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు అన్ని కార్యక్రమాలను వదిలిపెట్టి, సర్ పైనే ప్రత్యేకంగా ఉంచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం పూర్తి అయ్యేంతవరకు గ్రామాలు, వార్డులో తరచూ బిఎల్ఎల్ తో సమావేశం నిర్వహించి, మన ఓట్లు తొలగించకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చెప్పారు. ఏదైనా సమస్య ఉంటే తిప్పారెడ్డి, నిస్సార్ అహ్మద్, నరేష్ కుమార్ రెడ్డి దృష్టికి తేవాలని తెలిపారు. సమస్య ఎక్కువగా ఉన్నచోట తన దృష్టికి తెస్తే వాటిని పరిష్కారం చేసేలా తాను చర్యలు తీసుకుంటానని సూచించారు. తెలుగుదేశం పార్టీకి చెందిన వారి ఓటు రెండుచోట్ల ఉండే అవకాశం ఉందని, వాటిని గుర్తించి ఏదో ఒక చోట తొలగించేలా చూడాలన్నారు. వైసీపీకి చెందిన ప్రతి నాయకుడు, మాజీ ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం చేయకుండా సర్ కార్యక్రమం పై ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. ఇది మన పార్టీకి చాలా ఇంపార్టెంట్ అని, ఎవరు కానీ అజాగ్రత్త పడకూడదని తెలిపారు. ఎక్కడ గాని పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మేధావుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మయూరి రఘునాథ్ రెడ్డి, కార్యదర్శి వి ఎస్ రెడ్డి, వైయస్సార్సీపి రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆవుల మల్లికార్జున, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి, వైసీపీ రాష్ట్ర నాయకులు ఎస్ఎ కరీముల్లా, షేక్ ఇర్ఫాన్,తట్టి నాగరాజ రెడ్డి,మదనపల్లి నియోజకవర్గ వైసిపి ప్రచార విభాగం అధ్యక్షులు పోతబోలు నాగరాజ, మాజీ జెడ్పీటిసి భాస్కర్, శీలం రమేష్, మాజీ కౌన్సిలర్లు పాల్ చంద్రశేఖర్, బి ఏ కాజా,షరీఫ్, మేస్త్రి శ్రీనివాసులు, రఫీ ఫర్జానా, మాజీ సర్పంచులు శరత్ రెడ్డి,సొగసాని భయ్యారెడ్డి, బుడ్డయ్య, కత్తి రాజు, రాజేష్, ఈశ్వరయ్య, వైస్ ఎంపీపీలు డిష్ రమణ, నందిని తాజ్, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే జనసేన పార్టీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయం

జనసేన పార్టీ జనవాణీ కార్యక్రమానికి విశేష ఆదరణ

మంగళగిరిలో జనవాణి కార్యక్రమంలో ప్రజల అర్జీలు స్వీకరించిన

జనసేన పార్టీ రాష్ట్ర జాయనింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్





నిఘా సూర్య బ్యూరో (మంగళగిరి), ,(కింగ్ )

రాష్ట్రంలో ప్రజా సమస్యల పరష్కారానికై నిత్యం జనసేన పార్టీ కృషి చేస్తుందని ప్రజల సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించడం జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి ఆశయం అని జనసేన పార్టీ రాష్ట్ర వ్యవహారాల కమిటీ సభ్యులు రాష్ట్ర జాయానింగ్ కమిటీ సభ్యులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు, ఆంధ్ర ప్రదేశ్ హస్తకళల నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మెన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తెలిపారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన పలువురు ప్రజలు తమ సమస్యలను వినిపించి అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ హస్తకళా నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ (రాజా) సభ్యులు, రాష్ట్ర జాయినింగ్ కమిటీ సభ్యులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా. పసుపులేటి హరిప్రసాద్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని త్వరితగతిన పరిష్కారం కోసం కృషి చేస్తామని డా. హరిప్రసాద్ తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే జనసేన పార్టీ ప్రధాన లక్ష్యమని, సామాన్య ప్రజలకు అండగా నిలుస్తూ వారి గొంతుకగా పార్టీ నిరంతరం పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్, జీడీ నెల్లూరు నియోజకవర్గ ఇంచార్జ్ పొన్న యుగంధర్, పుంగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ సీరివేలు గంగాధర్, పీలేరు నియోజకవర్గ ఇంచార్జ్ బెజవాడ దినేష్, ఎన్ఆర్ఐ సానా గారు, జనసేన పార్టీ లీగల్ సెల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఏడాదిలోపు మదనపల్లికు బైపాస్ రోడ్డు..

కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీ హామీ ఇచ్చారు.

రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి..

కూటమి పాలనలో ఆర్భాటం ఎక్కువ - అభివృద్ధి తక్కువ..

మెడికల్ కళాశాలను పూర్తిచేసి బీటి కళాశాలను యూనివర్సిటీగా ప్రకటించాలి..

టౌన్ బ్యాంకులో జరుగుతున్న అవకతకలపై విచారణ జరపాలి..

ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఘాటు విమర్శలు..

ప్రెస్ మీట్ లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి.

నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్.







మదనపల్లి ,(కింగ్ )

ఏడాదిలోపు మదనపల్లికు కదిరి రోడ్డు నుండి బెంగళూరు రోడ్డు వరకు బైపాస్ రోడ్డు మంజూరు కానున్నదని, ఈ మేరకు కేంద్ర మంత్రి నితిన్ గడ్గారి తనకు హామీ ఇచ్చారని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి తెలిపారు. కూటమి పాలనలో ఆర్భాటం ఎక్కువ – అభివృద్ధి తక్కువ అని,వారు అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినప్పటికీ ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఆరోపించారు.సోమవారం ఆయన మదనపల్లి పట్టణంలో పర్యటించారు.ఇందులో భాగంగా అవెన్యూ రోడ్డులోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మిథున్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలో రాకమునుపు మదనపల్లి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని అందులో ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు.ముఖ్యంగా గత వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన మెడికల్ కళాశాల నిర్మాణాలను ఆపివేశారని,బీటీ కళాశాలను యూనివర్సిటీ చేయడంలో విఫలమయ్యారన్నారు. బీటీ కళాశాలలో చదివిన రాందాస్ చౌదరి, దొమ్మలపాటి రమేష్ ఎందుకు ఈ విషయంలో మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పన జరగలేదన్నారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి,వైఎస్ఆర్సిపి నాయకులను విమర్శించడం తప్ప వారు చేసింది శూన్యమన్నారు.వంద సంవత్సరాల చరిత్ర కలిగిన ది కో–ఆపరేటివ్ టౌన్ బ్యాంకులో అనేక అవకతవకలు జరుగుతున్నాయని,స్వయాన ఆ పార్టీ నేతలే తన దృష్టికి తీసుకొచ్చారన్నారు.దీనిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.కదిరి రోడ్డు నుండి బెంగళూరు రోడ్డును కలుపుతూ బైపాస్ రోడ్డు నిర్మించాలని కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కారిని కోరామని,ఇందుకు ఆయన అనుమతి ఇచ్చారని తెలిపారు.అనంతరం మదనపల్లి సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ మదనపల్లికి అది చేస్తాం ఇది చేస్తామని గొప్పలు చెబుతున్నారే తప్ప ఆచరణలో పెట్టింది లేదన్నారు.ముఖ్యంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మదనపల్లిలో ఫ్లైఓవర్ నిర్మిస్తామని,రోడ్లు విస్తరణ చేస్తామని హడావిడి చేశారని,సిటిఎం రోడ్డు వెడల్పు చేస్తామని చెట్లను తొలగించి సుమారు రెండేళ్లు కావస్తున్న ఆ ఊసెత్తడం లేదని విమర్శించారు.జిల్లా కేంద్రమైన తర్వాత మదనపల్లిలో ట్రాఫిక్ సమస్య పెరిగిందని,దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఇప్పటికైనా కూటమి నాయకులు వైఎస్ఆర్సిపిపై చేయడం మానే అభివృద్ధిపై దృష్టి సారించాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,జన్నే శేషాచలపతి నాయుడు,వి.ఎస్.రెడ్డి,షమీం అస్లాం,వరపన మనూజా రెడ్డి,ఎస్.ఏ.కరీముల్లా,తట్టి శ్రీనివాసులు రెడ్డి,హర్షవర్ధన్ రెడ్డి, సాయి శేఖర్ రెడ్డి,దండు కరుణాకర్ రెడ్డి, సొగసాని భయ్యారెడ్డి,శీలం రమేష్,ఎస్.కె ఇర్ఫాన్,కొత్తపల్లి నాగార్జున నాయుడు,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,మజ్జిగ కేశవ యాదవ్,గుండ్లూరు రఫీ,బీఏ ఖాజా,రాజేష్,శ్రీనివాసులు,కొత్తపల్లి మహేష్ బాబు,చరణ్,నరసింహారెడ్డి,యువనాయకుడు పవన్ తేజ,చరణ్,శారదా రెడ్డి పెద్దఎత్తున వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# మదనపల్లిలో దేశ సేవకు గౌరవం..

## వీర జవాన్ కుటుంబం, మాజీ సైనికుడికి ఇంటి స్థలాల మంజూరు..

## సైనికులు, వారి కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండ..

## జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్..





మదనపల్లి ,(కింగ్ )

దేశ రక్షణ కోసం సేవలందించిన సైనికులు, వారి కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం కోర్టు హాలులో జరిగిన కార్యక్రమంలో ప్రత్యేక కోటా కింద ఇంటి స్థలాల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు కలెక్టర్ అందజేశారు.మదనపల్లె మండలం కురవంక గ్రామానికి చెందిన దివంగత వీరజవాన్ బి.సాయి తేజ భార్య బి. శ్యామలకు ప్రభుత్వం ప్రత్యేక కోటా కింద ఇంటి స్థలం మంజూరు చేసింది. ఈ మేరకు మదనపల్లె మండల పరిధిలో 0.06 సెంట్ల భూమికి సంబంధించిన ప్రొసీడింగ్స్‌ను బి. శ్యామలకు జిల్లా కలెక్టర్ అందజేశారు.అలాగే యుద్ధంలో అంగవైకల్యం పొందిన మాజీ సైనికుల కోటా కింద మదనపల్లె మండలం ప్రశాంత్‌నగర్‌కు చెందిన మాజీ హవనీర్ వి. సుబ్బారెడ్డికి కూడా 0.06 సెంట్ల భూమికి సంబంధించిన ఇంటి స్థలం మంజూరు ప్రొసీడింగ్స్‌ను కలెక్టర్ అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..., దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన వీర జవాన్ల సేవలను ప్రభుత్వం ఎల్లప్పుడూ గౌరవిస్తుందని, వారి కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు కొనసాగిస్తుందని తెలిపారు. దేశం కోసం సేవలందించిన సైనికులు, మాజీ సైనికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.

# పశ్చిమగోదావరి జిల్లా కేంద్రం భీమవరంలో ఘనంగా నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

## యోగా కార్యక్రమాల నిర్వహణలో రాష్ట్రస్థాయిలో పశ్చిమగోదావరి జిల్లాకు ద్వితీయ స్థానం

## ప్రతి ఒక్కరూ యోగాను జీవితంలో ఒక అలవాటుగా చేసుకోవాలి- జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి







భీమవరం ,(కింగ్ )
సమాజంలో ప్రతి ఒక్కరూ యోగాను ఒక అలవాటుగా చేసుకొని శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదివారం భీమవరంలోని జిల్లా కలెక్టరేట్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన యోగా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై యోగ అభ్యసనాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, భారత ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి యోగాను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలనే లక్ష్యానికి అనుగుణంగా జిల్లావ్యాప్తంగా గత రెండు వారాలుగా యోగా అభ్యాస కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. జిల్లాలో సుమారు నాలుగు లక్షల మంది రిజిస్టర్డ్ సిటిజన్స్ భాగస్వామ్యంతో నేడు పెద్ద ఎత్తున యోగా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. భీమవరంలో సుమారు 1,500 మంది పాల్గొనగా యోగా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా శారీరకంగా, మానసికంగా ఆరోగ్యవంతమైన జీవనం గడపవచ్చని పేర్కొన్నారు. ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల పాటు యోగా అభ్యాసం చేస్తే అనేక వ్యాధులను దూరం చేసుకోవచ్చని చెప్పారు. పిల్లలకు చిన్ననాటి నుంచే యోగా అలవాటు చేయడం ద్వారా చదువుపై ఏకాగ్రత పెరుగుతుందని, వారి వ్యక్తిత్వ వికాసానికి కూడా దోహదపడుతుందని అన్నారు. భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన బహుమతుల్లో యోగా ఒకటని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో ప్రజలు యోగా సాధనపై ప్రత్యేక ఆసక్తి కనబరుస్తున్నారని తెలిపారు. రాష్ట్రస్థాయిలో యోగా కార్యక్రమాల నిర్వహణలో పశ్చిమగోదావరి జిల్లాకు ద్వితీయ స్థానం రావడం గర్వకారణమని, దీనికి జిల్లా, డివిజనల్ మరియు మండల స్థాయి అధికారులు సమిష్టిగా కృషి చేశారని జాయింట్ కలెక్టర్ అభినందించారు.



అనంతరం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాపై వివిధ విభాగాల్లో నిర్వహించిన పోటీలలో మండల మరియు జిల్లా స్థాయిల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థినీ, విద్యార్థులకు రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మెమెంటోలు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

అదేవిధంగా రాష్ట్రస్థాయిలో జిల్లాకు ద్వితీయ స్థానం సాధించడంలో విశేష కృషి చేసిన వివిధ శాఖల జిల్లా అధికారులను ప్రశంసాపత్రాలతో సత్కరించి అభినందించారు.

ఈ సందర్భంగా యోగా శిక్షకుడు, పీడీ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానంపై అభ్యాస కార్యక్రమాలు నిర్వహించగా, హాజరైన యోగా సాధకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి, ఇ.నారాయణ, ఆయుష్ పీడీ శ్రీరామ్, జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎ.వి.అప్పారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, కళాశాలలు, పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు, పట్టణ ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మహిళలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లాలోని 1,626 అంగన్వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టౌవ్‌లు, వంట పాత్రల పంపిణీ

## అంగన్వాడీ కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం: ,(కింగ్ )



జిల్లాలోని 1,626 అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వం సరఫరా చేసిన ఇండక్షన్ స్టౌవ్‌లు, వంట పాత్రల కిట్ ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదివారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అంగన్వాడీ కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహార సేవలు నిరంతరాయంగా కొనసాగేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు చేపడుతోందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఒకటి లేదా రెండు రోజుల ఆలస్యం సంభవించినా, అంగన్వాడీ కేంద్రాల్లో వంట కార్యక్రమాలు అంతరాయం కలగకుండా ఉండేందుకు ప్రత్యామ్నాయంగా విద్యుత్ ఆధారిత ఇండక్షన్ స్టౌవ్‌లను ప్రభుత్వం అందజేయడం అభినందనీయమైన చర్య అని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందించే వేడి ఆహారం, పౌష్టికాహార పదార్థాల తయారీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ఈ ఇండక్షన్ స్టౌవ్‌లతో పాటు అవసరమైన వంట సామాగ్రిని కూడా అందజేసిందన్నారు. దీంతో అంగన్వాడీ సేవలు మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. ఇండక్షన్ స్టౌవ్‌ల వినియోగం, నిర్వహణ, భద్రతా ప్రమాణాలపై అంగన్వాడీ కార్యకర్తలకు తగిన శిక్షణ అందించాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ కలెక్టర్ ఆదేశించారు. విద్యుత్ పరికరాలను జాగ్రత్తగా ఉపయోగించడం ద్వారా వాటి పనితీరు, మన్నిక పెరుగుతాయని సూచించారు. అంగన్వాడీ కార్యకర్తలు ప్రభుత్వం అందజేసిన ఈ సదుపాయాలను బాధ్యతాయుతంగా వినియోగించి, చిన్నారులకు నాణ్యమైన ఆహారం అందించడంలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని కలెక్టర్ కోరారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాల లక్ష్యాలు పూర్తి స్థాయిలో లబ్ధిదారులకు చేరేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ డి.శ్రీలక్ష్మి, సిడిపిఓలు లక్ష్మీకాంతం, వాణి విజయరత్నం, బ్లాక్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ప్రసాద్, సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజంపేట ఎంపి పి.వి. మిథున్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన మండల వైసీపీ నాయకులు

రామసముద్రం ,(కింగ్ )



రాజంపేట పార్లమెంట్ సభ్యులు పి.వి. మిథున్ రెడ్డిని మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మదనపల్లి వైసీపీ పార్టీ కార్యాలయం లో పుష్ప గుచ్చం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వైసీపీ మండల నాయకులను,పార్టీ కార్యకలాపాలు, కార్యకర్తల పరిస్థితుల గురించి మిథున్ రెడ్డి అడిగి తెలుసుకున్నారని తెలిపారు. అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీ బలోపేతానికి సంబంధించిన పలు అంశాలపై దిశానిర్దేశం చేశారని పేర్కొన్నారు.
అనంతరం మండలంలో ఎదుర్కొంటున్న సమస్యలను మిథున్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఎంపి సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.త్వరలో మండల పర్యటనకు వస్తానని తెలిపారని వైసీపీ నాయకులు తెలిపారు,ఈ కార్యక్రమంలో మండల వైసీపీ పార్టీ అబ్జర్వర్ తట్టి శ్రీనివాసులు రెడ్డి,మండలం వైసీపీ పార్టీ అధ్యక్షులు కేశవరెడ్డి, ఎంపిపి రమణారెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు జయరామిరెడ్డి, భాస్కర్ గౌడ్,జిల్లా బిసి నాయకులు తిమ్మయ్య,తిమ్మారెడ్డి నందకిశోర్ రెడ్డి,బుడ్డారెడ్డి, రాధారెడ్డి,యూత్ వింగ్ అధ్యక్షులు బాలాజీ,కృష్ణప్ప, నారాయణ స్వామి, భాస్కర్,శివ,అంబరీష్,శ్రీనివాసులు రెడ్డి రమణారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# అర్జీ నుంచి పరిష్కారం వరకు- ప్రజలకు భరోసా కల్పించాలి..

## పిజిఆర్ఎస్ ద్వారా అందిన ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలి..

## జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్..

మదనపల్లి ,(కింగ్ )
పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా స్వీకరించిన సమస్యలను అర్జీ నుంచి పరిష్కారం వరకుడ ప్రజలకు భరోసా కలిగేలా నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు.
సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలు నందు... ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జేసీ శివ్ నారాయణ శర్మ, సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్డిసి మాధవ కృష్ణారెడ్డి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారులనుండి వారు అర్జీలను స్వీకరించారు.
ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని..



(1) పుంగనూరు మండలం పూజిగానిపల్లికి చెందిన యద్దుల మంజుల.. కూలి పనికి పోతూ.. ఒంటరి మహిళగా జీవిస్తున్న తన రేషన్ కార్డులో పేరు తప్పుగా పడిందని, దాన్ని సరిచేసి రేషన్ కార్డుతో పాటు పింఛను మంజూరు చేయాలని అర్జీ సమర్పించారు.

(2) మదనపల్లి మండలం బసినికొండ పోస్టు, గంగన్నగారిపల్లి మజరా గ్రామానికి చెందిన టి. నిర్మల... తన పెద్ద కుమార్తె నిత్య ఎండోమెంట్ పక్షవాతంతో లేచి నడవలేని స్థితిలో మంచానికే పరిమిత పై ఉందని, ఆమెకు 90 శాతం సదరం సర్టిఫికెట్ ఇచ్చారని, మరలా పరిశీలించి వందశాతం సర్టిఫికెట్ జారీ చేసి పెన్షన్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేస్తూ అర్జీ సమర్పించారు. (3) మదనపల్లి పట్టణం ఎన్విఆర్ వీధిలో నివసిస్తున్న ఎస్ షర్మిల..., రేషన్ కార్డులో తన పేరు తొలగించారని, విచారణ చేసి తిరిగి తన పేరును రేషన్ కార్డులో చేర్చాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 374 అర్జీలు రాగా వాటిపై తగు చర్య తీసుకొని పరిష్కరించు నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎండార్స్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

రామసముద్రం ,(కింగ్ )



రామసముద్రం మండల ఎస్ టి యూ ఆధ్వర్యంలో సోమవారం గొల్లపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు 62 మందికి నోటు పుస్తకాలు , విద్యాసామాగ్రి ను ఉచితంగా అందజేశారు. ఎస్టియు మండల అధ్యక్షుడు అయూబ్ ఖాన్ ఎనిమిది వేల రూపాయల విలువచేసే విద్యా సామాగ్రిని విద్యార్థులకు అందజేశారు.అయూబ్ ఖాన్ మాట్లాడుతూ ఎస్ టి యూ ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఓ పాఠశాలను ఎంపిక చేసుకుని ఆ పాటశాల విద్యార్థులకు తమవంతు సాయంగా విధ్యాసామగ్రి ఉచితంగా అందిస్తున్నామన్నారు. విద్యా కమిటీ చైర్మన్ నాగభూషణం మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు చేస్తున్న సహకారం మరువలేనిదని ఇలాంటి ఉపాధ్యాయులు తమ గ్రామంలో పనిచేయడం తమ అదృష్టమని కొనియాడారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షాహిర , ఉపాధ్యాయులు రెడ్డి నీలాంబ,హరీష్ , కమిటీ సభ్యులు అమరప్ప, సుజ్ఞాన మూర్తి, ముక్తియర్ తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధికి నోచుకోని గుండుగోలను కుంట గ్రామం

## సి.సి రోడ్లు, డ్రైనేజీల కోసం గ్రామస్థుల వేచిచూపు

ద్వారకాతిరుమల
ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల మండలం ఁగుండుగోలను కుంట గ్రామంలో
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా, తమ గ్రామంలో పరిస్థితుల్లో ఎటువంటి మార్పు లేదని గుండుగోలను కుంట గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో సరైన సి.సి రోడ్లు లేక, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు వాపోతున్నారు. ఁప్రస్తుతం గ్రామంలోని రహదారుల పరిస్థితి అధ్వానంగా తయారైంది. రోడ్లన్నీ గుంతలమయంగా మారి, వర్షపు నీరు నిలిచిపోయి బురదగా మారుతున్నా ఈ దయనీయ పరిస్థితుల వల్ల ద్విచక్ర వాహనదారులు, పాదచారులు రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఁనిలిచిపోయిన మురుగునీరు, బురద వల్ల అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని గ్రామస్థులు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి, గ్రామంలో సి.సి రోడ్లను నిర్మించాలని మరియు డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ సమస్య జనసేన పార్టీ సొసైటీ చైర్మెన్ ఇంటి ముందు ఉండటం హాస్యాస్పదం..



# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి హుండీ లెక్కింపు.

ద్వారకా తిరుమల ,(కింగ్ )



ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి హుండీ ఆదాయం అధిక మొత్తంలో లభించింది.హుండీల ఆదాయాన్ని ఆలయ అధికారులు ప్రమోద కళ్యాణ మండపంలో అత్యంత భారీ భద్రత ఏర్పాట్లు నడుమ ఆలయ అధికారులు హుండీలను తెరిచి లెక్కించారు. గడిచిన 14 రోజులకు రూ.1,70,53,076/- బంగారం 0.147 గ్రాములు, వెండి 2.510 కేజీలు శ్రీవారి కానుకలుగా వచ్చాయన్నారు. పలు విదేశీ కరెన్సీలు వచ్చాయని ఈవో వెంద్ర త్రినాథరావు తెలిపారు.

# చిప్పిలి గ్రామంలో సర్ కార్యక్రమంపై ఇంటింటి అవగాహన ప్రచారం చేపట్టిన వైసీపీ నాయకులు..

## పాల్గొన్న వైఎస్ఆర్సిపి నాయకులు శేషా చలపతి నాయుడు, మల్లికార్జున రెడ్డి..

మదనపల్లి ,(కింగ్ )



మదనపల్లి మండలం,చిప్పిలి గ్రామంలో ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (ూ×= - ాజూవ-ఎఖుశ్రీ ×త్వఅంఅజవ =వజఱంఱశీఅ)పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వైసీపీ నాయకులు విస్తృత స్థాయిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామ ప్రజలను నేరుగా కలిసి ఓటు హక్కు ప్రాముఖ్యత, ఓటరు జాబితాలో పేర్లు సరిచూసుకోవడం, కొత్త ఓటర్ల నమోదు, వివరాల మార్పులు, తొలగింపులు వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం స్టేట్ బీసీ కమిషన్ మాజీ సభ్యులు, చిప్పిలి గ్రామ ఇంచార్జ్ జెన్నే శేషాచలపతి నాయుడు ఆధ్వర్యంలో జరిగింది. గ్రామంలోని ప్రతి వీధిలో తిరుగుతూ ప్రజలతో ముఖాముఖి మాట్లాడిన నాయకులు, ఎన్నికల సంఘం చేపట్టిన సర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఇప్పటికే ఓటరు జాబితాలో ఉన్నవారు తమ వివరాలను ఒకసారి పరిశీలించుకోవాలని కోరారు.

ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు అని, ప్రతి ఓటు దేశ భవిష్యత్తును నిర్ణయించే శక్తి కలిగి ఉంటుందని నాయకులు పేర్కొన్నారు. ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా చూసుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. అలాగే యువత పెద్ద ఎత్తున ఓటరు నమోదులో పాల్గొని తమ బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.

ఈ అవగాహన కార్యక్రమంలో బూత్ కమిటీ మండల అధ్యక్షుడు చిప్పిలి మల్లికార్జున్ రెడ్డి, కోళ్లబైలు మాజీ సర్పంచ్ భయ్యారెడ్డి, కొత్తపల్లి నాగార్జున నాయుడు, ఆర్మీ శివారెడ్డి, బీఎల్ఓ ఉబుల్ రెడ్డి, ఎర్రంరెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామ ప్రజల నుంచి కూడా ఈ కార్యక్రమానికి మంచి స్పందన లభించిందని నిర్వాహకులు తెలిపారు.

సర్ కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలు ఎన్నికల సంఘం సూచనలను పాటించి తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.

# చెంబకూరు గురుప్రసాద్ జ్ఞాపకార్థం గొప్ప మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ భహిరంగ ప్రకటన

రామసముద్రం ,(కింగ్ )






రామసముద్రం మండలం చెంబకూరు మేజర్ పంచాయితీ గ్రామంలో గురు ప్రసాద్ జ్ఞాపకార్థం గురు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ గొప్పగా నిర్వహించాలని గురు ప్రసాద్ స్నేహితులు నిర్వహిస్తున్నారు. ఈ టోర్నమెంట్లో బాగంగా మొదటి బహుమతి 30000, రెండో బహుమతి 20000, మూడో బహుమతి 10000, నాలుగో బహుమతి 5000, గా ప్రకటించడం జరిగింది. ఈ టోర్నమెంటుకు ఎవరైనా పాల్గొనే అవకాశం ఉన్నదని,ఉచిత ఎంట్రీ తో క్రికెట్ ఆడి ప్రైజ్ మనీ గెల్చుకోవాల్సిందిగా గురు ప్రసాద్ స్నేహితుడు తెలియజేశారు. ఈ టోర్నమెంట్ 26 తేదీన శుక్రవారం ప్రారంభం కానున్నదని, ఆదివారం ఫైనల్ మ్యాచ్ ఉంటుందని తెలియచేసారు. ప్రతిరోజు ఆటగాళ్ళకు, ప్రేక్షకులకు భోజన సౌకర్యం అందిస్తామని నిర్వాహకులు తెలియ చేసారు.

# మదనపల్లి ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ప్రభుత్వ భూముల..

## ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి..

## బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షుడు పునీత్ కుమార్..

మదనపల్లి ,(కింగ్ )





మదనపల్లి ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని విలువైన ప్రభుత్వ (ూూ××జ) ఖాళీ ప్లాట్లను పక్కనే ఉన్న కొందరు ప్లాట్ దారులు చట్టవిరుద్ధంగా ఆక్రమించి, అక్రమంగా జరుపుతున్న నిర్మాణాలను తక్షణమే నిలిపివేయాలని బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షుడు పునీత్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం అన్నమయ్య జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ నిశాంత్ కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ లకు స్థానిక పారిశ్రామికవేత్తలతో కలిసి ఆయన వినతి పత్రం సమర్పించారు.ఎఈ సందర్భంగా పునీత్ కుమార్ మాట్లాడుతూ.. మదనపల్లి ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో గతంలో ప్లాట్లు కేటాయించబడి, ఇప్పటికే పరిశ్రమలు నడుపుతున్న కొందరు వ్యక్తులు తమ హద్దులను దాటి, పక్కనే మరియు ఎదురుగా ఉన్న ప్రభుత్వ ూూ××జ ఖాళీ ప్లాట్లను చట్టవిరుద్ధంగా ఆక్రమిస్తున్నారని ఆరోపించారు. ఎటువంటి అదనపు కేటాయింపు పత్రాలు (ూంఎత్‌అశీఖుశ్రీ ూశ్రీశ్రీశీఎవత్ ాతీఎవతీం) లేకుండా, రాత్రికి రాత్రే భారీ యంత్రాలతో భూమిని తవ్వేస్తూ, అనధికారికంగా శాశ్వత నిర్మాణ పనులు సాగిస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

రెవెన్యూ మరియు ూూ××జ అధికారులతో మాస్టర్ ప్లాన్ ఆధారంగా క్షేత్రస్థాయిలో సరిహద్దుల సర్వే నిర్వహించ,చట్టవిరుద్ధంగా సాగుతున్న అక్రమ తవ్వకాలను, నిర్మాణాలను వెంటనే నిలిపివేస్తూ 'స్టాప్ వర్క్ ఆర్డర్స్' జారీ చేయాలి,ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి, ల్యాండ్ గ్రాబింగ్‌కు పాల్పడుతున్న వ్యక్తులపై కఠినమైన చట్టపరమైన, క్రిమినల్ చర్యలు తీసుకోవాలి.

ఎభవిష్యత్తులో కొత్త పరిశ్రమల స్థాపన ద్వారా స్థానిక యువతకు ఉపాధి కల్పించడం కోసం కేటాయించిన ఈ ప్లాట్లను ఆక్రమించడం వల్ల కొత్త పారిశ్రామికవేత్తలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని పునీత్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. అన్నమయ్య జిల్లాలో పారిశ్రామిక రంగానికి గుండెకాయ లాంటి మదనపల్లి ఇండస్ట్రియల్ ఎస్టేట్ భూములను ఆక్రమణదారుల నుండి కాపాడి, అర్హులైన వారికి న్యాయం చేయాలని ఆయన జిల్లా యంత్రాంగాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బి వై ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బీజేపి ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులుగా డి.సుబ్రహ్మణ్యం

రామసముద్రం ,(కింగ్ )



రామసముద్రం మండల బి జె పి ఓ బిసి మోర్చా అధ్యక్షులుగా డి. సుబ్రహ్మణ్యం ను నియమించారు ఈ కార్యక్రమం లో మండల బీజేపీ అధ్యక్షులు ఇంజం ఆనంద్ కుమార్ నాయుడు, సీనియర్ నాయకులు కృష్ణమూర్తి, మండల జనరల్ సెక్రటరీ నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు కె మంజునాథ్, యువ మోర్చా వీరభద్ర,భానుప్రకాష్, మధు, మహేష్, సురేంద్ర తదితరులు పాల్గొనడం జరిగింది. సోమవారం ఓబీసి అధ్యక్షులుగా ఎన్నికైన సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఓబీసీ మోర్చా అధ్యక్షులుగా బాధ్యత ఇచ్చినందుకు మండల, జిల్లా పార్టీకు కృతజ్ఞతలు తెలియజేస్తూ పోలింగ్ భూత్ స్థాయి నుండి ఓబీసీ వర్గాలకు విద్య, నైపుణ్యాభిరుద్ధి, ఉపాధి లో యువతకు సహకరిస్తూ అర్హులకు సంక్షేమం అందేటట్టు చూస్తానన్నారు .ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఢిల్లీలో నిర్వహించిన రిపబ్లిక్ సమ్మిట్ 2026.

## ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఎక్స్‌ప్రెస్ అడ్డా కార్యక్రమంలో..

## రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబుతో కలిసి పాల్గొన్న..

## చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు..

ఢిల్లీ (చిత్తూరు) ,(కింగ్ )



దేశ రాజధాని ఢిల్లీలో.. జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న రిపబ్లిక్ సమ్మిట్ 2026లో, అలాగే ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నిర్వహించిన ఎక్స్‌ప్రెస్ అడ్డా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏపీ ఐటీ శాఖ మంత్రి శనారా లోకేష్ బాబుతో కలిసి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పాల్గొన్నారు.అంతకు ముందు ఢిల్లీ పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబుకి ఢిల్లీ ఎయిర్ పోర్టులో ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు సహచర పార్లమెంటు సభ్యులతో కలిసి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ తో చిత్తూరు జిల్లా అభివృద్ధి పైన చర్చించారు. కుప్పం నియోజకవర్గ అభివృద్ధి పైన, పార్లమెంట్ పరిధిలో జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాల పైన వీరిద్దరూ చర్చించారు.

# రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డితో..

## మదనపల్లి నియోజకవర్గ వైసిపి ప్రచార విభాగం అధ్యక్షులు..

## పోతబోలు నాగరాజ ప్రత్యేకంగా భేటీ..

## సర్ కార్యక్రమాన్ని రూరల్ మండలంలో విజయవంతం చేయాలని ఎంపీ సూచన..

మదనపల్లి ,(కింగ్ )






రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సోమవారం మదనపల్లి నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎంపీ పర్యటనను మదనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ప్రచార విభాగం అధ్యక్షులు పోతుబోలు నాగరాజ పెద్ద ఎత్తున విజయవంతం చేశారు. తిరుపతి నుండి మదనపల్లి కి వచ్చిన సందర్భంగా స్థానిక ఆరోగ్యవరం సమీపంలోని ఫ్లైఓవర్ వద్ద ఎంపీ మిథున్ రెడ్డికి నాగరాజ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఎంపీకి నాగరాజా పూలమాలవేసి, శాలవతో ఘనంగా సన్మానించారు. అక్కడ నుండి ఎంపీ తో పాటు మదనపల్లి కు నాగరాజ చేరుకున్నారు. సర్ కార్యక్రమంలో మదనపల్లి నియోజకవర్గంలోని వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు, మదనపల్లి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బి నరేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమీక్ష సమావేశంలో నాగరాజ రెడ్డి పాల్గొన్నారు. ఎంపీని కలిసిన ఆయనకు సర్ విషయంలో నిర్లక్ష్యం చేయకుండా, మదనపల్లి నియోజకవర్గంలో ప్రచార విభాగం అధ్యక్షులుగా వైసిపి కి సంబంధించిన ఓట్లు తొలగింపు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న నాగరాజను ఎంపీ ప్రత్యేకంగా అభినందించారు.

# స్కోచ్ అవార్డుతో ఇగ్నైట్‌కు కొత్త వెలుగు

## - టీమ్ ఎన్‌టీఆర్ జిల్లా కృషివల్లే జాతీయస్థాయి గుర్తింపు

## - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ఎన్‌టీఆర్ జిల్లా, ,(కింగ్ )



టీమ్ ఎన్‌టీఆర్ జిల్లా కృషివల్లే ఇగ్నైట్ సెల్‌కు స్కోచ్ అవార్డుతో జాతీయస్థాయి గుర్తింపు లభించిందని.. ఇదే స్ఫూర్తితో వినూత్న కార్యాచరణతో స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాల సాధనకు కృషిచేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.

తాజాగా న్యూఢిల్లీలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ తరఫున జిల్లా పరిశ్రమల అధికారి ఎం.మధు పాల్గొని అవార్డును స్వీకరించారు. ఈ అవార్డును సోమవారం కలెక్టర్ లక్ష్మీశకు అందజేసిన సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఇలక్కియ, జిల్లాస్థాయి అధికారులు కలెక్టర్‌ను సత్కరించారు

# జిల్లా కలెక్టర్ చేతులతో మీదుగా ప్రశంస పత్రం. జ్ఞాపిక. తీసుకున్న ఎంపీడీవో పార్వతి.

సాలూరు. ,(కింగ్ )



పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు ఎంపీడీవో గొల్లపల్లి పార్వతికి యోగా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి ప్రశంసా పత్రం జ్ఞాపకను ఆమెకు అందజేయడం జరిగింది. గడిచిన 20 రోజులుగా యోగ డే నిమిత్తం ప్రత్యేక కార్యక్రమంలో నిర్వహించిన సాలూరు మండలంలో మంచి ప్రతిభా కనబరిచినందుకు ఆదివారం నాడు యోగా దినోత్సవం సందర్భంగా మన్యం జిల్లా కేంద్రంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో పార్వతికి ప్రశంసా పత్రం. జ్ఞాపికను అందజేస్తూ మండలంలో చేస్తున్న అభివృద్ధి పనులను మెచ్చుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల పరిషత్ సిబ్బంది ఎంపీడీవో పార్వతికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లాలో తనతో పాటు సీతంపేట కురుపాం ఎంపీడీవోలుకు ప్రశంస పత్రలు జ్ఞాపికలను మిశ్రా. ఉమామహేశ్వరిలకు జిల్లా కలెక్టర్ అందజేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా కలెక్టర్ ఆదేశాలతో ఈ యోగా డే కార్యక్రమంను అధికారులు అందరూ ఎంతో క్రమశిక్షణతో నిర్వహించడం వలన ఈ పురస్కారం లభించింది అన్నారు. అదేవిధంగా మండలంలో ఉన్న అధికారులు అందరి తరపున జిల్లా కలెక్టర్ కు తమ యొక్క కృతజ్ఞతలు ఈ సందర్బంగా తెలియజేశారు.

# పోలియో రహిత సమాజ పరిరక్షణకు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి

## జూన్ 28 నుంచి పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## డయేరియా, డెంగ్యూ, మలేరియా నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి




నంద్యాల ,(కింగ్ )

దేశంలో పోలియో వ్యాధి పూర్తిగా నిర్మూలన సాధించినప్పటికీ, పొరుగు దేశాల్లో ఇంకా పోలియో కేసులు నమోదవుతున్న నేపథ్యంలో భవిష్యత్తులో వ్యాధి తిరిగి వ్యాపించకుండా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల స్వీకరణ అనంతరం పల్స్ పోలియో కార్యక్రమం, డయేరియా నివారణ చర్యలు, వర్షాకాలంలో తలెత్తే అంటువ్యాధుల నియంత్రణపైహా అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సూరజ్‌హా ధనుంజయ్ డిఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 28న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లాలో వంద శాతం విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె ఆదేశించారు. దాదాపు మూడు దశాబ్దాలుగా దేశవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రస్తుతం దేశం పోలియో రహితంగా ఉన్నప్పటికీ ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్, నైజీరియా వంటి దేశాల్లో ఇంకా పోలియో కేసులు నమోదవుతున్నందున ప్రతి సంవత్సరం ప్రత్యేక రక్షణ చర్యగా పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూన్ 28వ తేదీ ఆదివారం మొదటి రోజు పోలియో బూత్‌ల ద్వారా పిల్లలకు పోలియో చుక్కలు వేయనున్నామని, అదే రోజున 90 నుంచి 95 శాతం మంది పిల్లలను కవర్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. అనంతరం జూన్ 29, 30 తేదీలలో ఇంటింటికీ తిరిగి మిగిలిపోయిన పిల్లలకు పోలియో చుక్కలు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు.

జిల్లాలో జననం నుండి ఐదేళ్లలోపు వయస్సు కలిగిన ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా సమగ్ర ప్రణాళిక రూపొందించినట్లు కలెక్టర్ వెల్లడించారు. కార్యక్రమం కోసం దాదాపు మూడు లక్షల వ్యాక్సిన్ డోసులను సిద్ధం చేసి అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపిణీ చేస్తున్నామని, వ్యాక్సిన్ నాణ్యత దెబ్బతినకుండా కోల్డ్ చైన్ వ్యవస్థను పటిష్టంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమం విజయవంతం కోసం మెడికల్ ఆఫీసర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ సిబ్బంది, సూపర్‌వైజర్లతో మండల, గ్రామ స్థాయిల్లో సమావేశాలు నిర్వహించి తగిన మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు. విద్య, ఐసీడీఎస్, పంచాయతీరాజ్, డ్వామా, డీఆర్డీఏ తదితర శాఖలను భాగస్వామ్యం చేసి వంద శాతం లక్ష్య సాధనకు కృషి చేయాలని సూచించారు.

జిల్లా వ్యాప్తంగా 1320 పోలియో బూత్‌లు, 44 ట్రాన్సిట్ పాయింట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దాదాపు 4 వేల మంది సిబ్బందికి శిక్షణ అందించామని, వలస కూలీలు నివసించే ప్రాంతాలు, ఇటుక బట్టీలు, నిర్మాణ ప్రదేశాలు, ఫ్యాక్టరీలు, పట్టణ మురికివాడలను ప్రత్యేకంగా గుర్తించి అక్కడ పిల్లలు ఎవరూ మిస్ కాకుండా మొబైల్ బృందాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు వంటి రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రయాణికుల పిల్లలకు కూడా పోలియో చుక్కలు అందించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలల నోటీస్ బోర్డులు, గ్రామ సభలు, ప్రచార కార్యక్రమాల ద్వారా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. పోలియో కార్యక్రమంలో నమోదయ్యే వివరాలను వెంటనే యాప్‌లో నమోదు చేస్తూ రియల్ టైమ్ డేటా అప్డేషన్ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పని చేయడమే కాకుండా రికార్డులను కూడా సకాలంలో నవీకరించడం ద్వారా ఖచ్చితమైన కవరేజ్ శాతం తెలుసుకోవచ్చని, మిగిలిన పిల్లలను ప్రత్యేక మాప్-అప్ రౌండ్ల ద్వారా కవర్ చేయవచ్చని తెలిపారు.

డయేరియా, డెంగ్యూ, మలేరియా నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలి

వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డయేరియా నియంత్రణ చర్యలను మరింత ముమ్మరం చేయాలని కలెక్టర్ సూచించారు. ఐదేళ్లలోపు పిల్లల్లో డైరియా వల్ల ఎలాంటి మరణాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ, ఓఆర్ఎస్ కార్నర్ల ఏర్పాటు, ఇంటి వద్దే ఓఆర్ఎస్ ద్రావణం తయారీపై ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. డీహైడ్రేషన్ లక్షణాలు కనిపించిన వెంటనే పిల్లలకు ఓఆర్ఎస్ అందించి అవసరమైతే ఆసుపత్రులకు తరలించాలని సూచించారు. తాగునీటి పైప్‌లైన్లలో లీకేజీలు, డ్రైనేజీ సమస్యలను వెంటనే గుర్తించి సరిచేయాలని, కలుషిత నీటి వల్ల వ్యాధులు వ్యాపించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, బహిరంగ మలవిసర్జన నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షాల కారణంగా దోమల ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున మలేరియా, డెంగ్యూ వ్యాధుల నివారణకు విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. అవసరమైన చోట ఫాగింగ్, యాంటీ లార్వల్ స్ప్రేయింగ్ చేపట్టి దోమల పెరుగుదలను అరికట్టాలని ఆదేశించారు.

అదేవిధంగా కలుషితమైన లేదా నిల్వ ఉంచిన ఆహార పదార్థాల వినియోగం వల్ల వాంతులు, విరేచనాలు వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజలు తాజా ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని, ఆహార భద్రతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. జిల్లాలో పోలియో, డయేరియా, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నియంత్రణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజారోగ్య పరిరక్షణకు కట్టుబడి ఉండాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు.

అదేవిధంగా కలుషితమైన లేదా నిల్వ ఉంచిన ఆహార పదార్థాల వినియోగం వల్ల వాంతులు, విరేచనాలు వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజలు తాజా ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని, ఆహార భద్రతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. జిల్లాలో పోలియో, డయేరియా, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నియంత్రణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజారోగ్య పరిరక్షణకు కట్టుబడి ఉండాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. అనంతరం పోలియో నివారణ గోడపత్రికను కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ సంబంధిత వైద్య అధికారులు ఆవిష్కరించారు.

# విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి. రూరల్ సీఐ రామక్రిష్ణ.

సాలూరు. ,(కింగ్ )





పాచిపెంట మండలం, పి కోనవలస ప్రభుత్వ జూనియర్ ట్రైబల్ కళాశాలలో సాలూరు రూరల్ సీఐ పీ రామకృష్ణ పాచిపెంట ఎస్ఐ ఎల్. అర్జున్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించాము. నశముక్త భారత్ కార్యక్రమం నిర్వహించము అలాగే విద్యార్థులు మాధక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని. ఈ సందర్భంగా సాలూరు రూరల్ సిఐ రామకృష్ణ పిలుపునిచ్చారు.మాదక ద్రవ్యాల సమాచారం తెలిస్తే తెలియజేయాలని సూచించాము. మన మండలాన్ని, జిల్లాని, రాష్ట్రాన్ని, దేశాన్ని డ్రగ్స్ రహితం తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యల సమాచారం తెలిస్తే తమకు గాని తమ యొక్క సిబ్బందికి గాని తెలియజేయాలని రూరల్ సీఐ రామకృష్ణ ఈ సందర్బంగా తెలిపారు

# వశిష్ట పిరమిడ్ కేంద్రం వద్ద యోగా దినోత్సవం

## పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...

ఆత్రేయపురం ,(కింగ్ )



ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప వరం యోగా అని, ప్రపంచ దేశాల ప్రజలందరూ యోగాను ఆచరిస్తున్నారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు.వశిష్ట గౌతమి పిరమిడ్ కేంద్రంలో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో ఆయన ఆర్డీఓ జి వి వి సత్యనారాయణ, డి.ఎస్.పి సుంకర మురళి కృష్ణ, వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఆకుల రామకృష్ణ, ముళ్ళపూడి భాస్కరరావు, కుసంపూడి రామకృష్ణరాజు కలిసి పాల్గొన్నారు. యోగాసనాలు వేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సుభాష్ పత్రీజీ ఆశీస్సులతో వారి శిష్య బృందం మన ప్రాంతంలో ఇంత గొప్ప పిరమిడ్ కేంద్రాన్ని నిర్మించి మనకు అందించడం గర్వకారణమన్నారు. యోగాడే ఇక్కడ నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. యోగ, ధ్యానం అభ్యసించడం వల్ల అనేక ప్రయోజనాలున్నాయన్నారు. చక్కటి ఆరోగ్యకరమైన సమాజం సాధించడానికి యోగా ఉపయోగపడుతుందని, మానసిక ప్రశాంతత, శారీరక ఆరోగ్యం లభిస్తాయన్నారు. ప్రస్తుత కాలంలో ఉన్న మానసిక ఒత్తిడిలను జయించాలంటే, మనసును నియంత్రించాలన్నా యోగా తప్పనిసరని పేర్కొన్నారు.యోగాను ఈరోజు మాత్రమే చేసే ఒక వ్యాయామంగా కాకుండా నిత్య కార్యక్రమంగా అందరూ తమ జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. ప్రధాని మోదీ, గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యోగాను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లారన్నారు. మరి ముఖ్యంగా ప్రధాని మోదీ యోగాపై ప్రపంచవ్యాప్తంగా అందరికీ అవగాహన కలిగేలా చేశారన్నారు. విశ్వంలో ఉన్న సహజశక్తిని పిరమిడ్ ద్వారా మనం పొందగలుగుతామన్నారు. పిరమిడ్ లో ధ్యానం వల్ల మరింత శక్తిని శరీరం, మనసు పొందగలుగుతాయన్నారు. రాబోయే పుష్కరాలను పురస్కరించుకుని వచ్చే సంవత్సరం జిల్లా కలెక్టర్, అధికారులతో మాట్లాడి జిల్లాస్థాయిలో యోగా కార్యక్రమాన్ని వశిష్ట పిరమిడ్ కేంద్రం వద్ద నిర్వహించుకుందామన్నారు. పిరమిడ్ కేంద్రం అభివృద్ధి కోసం, ఈ ప్రాంత అభివృద్ధి కోసం సహాయ సహకారాలు అందిస్తానన్నారు.

# నషా ముక్త్ భారత్ కార్యక్రమం నిర్వహించిన రూరల్ ఎస్సై.





సాలూరు ,(కింగ్ )

భారత ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమమైన "నషా ముక్త్ భారత్ అభియాన్ ' లో భాగంగా నేడు సాలూరు మండలం మామిడిపల్లి గ్రామం కూడలి వద్ద మామిడిపల్లి పరిసర ప్రాంత గ్రామ ప్రజలకు మరియు మామిడిపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులకు ఉపాధ్యాయులకు కూడా మాదకద్రవ్యాల నివారణపై సాలూరు రూరల్ ఎస్సై రవీంద్ర రాజు వారి ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విశాఖపట్నంకు చెందిన శ్రీ సతీష్ కుమార్ సాంస్కృతిక బృందం పాటలు, డప్పుల ప్రదర్శనలు నిర్వహిస్తూ విద్యార్థులు, యువత మరియు ప్రజలకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం మామిడిపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్లో మరియు మామిడిపల్లి గ్రామములో జంక్షన్ వద్ద నిర్వహించబడింది. మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాలు, యువత భవిష్యత్తుపై వాటి ప్రభావం, కుటుంబాలు మరియు సమాజంపై కలిగే దుష్పరిణామాల గురించి సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా ప్రజలకు వివరించారు. విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, విద్య, క్రీడలు మరియు సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. తమ పరిసర ప్రాంతాల్లో మాదకద్రవ్యాల విక్రయాలు లేదా వినియోగం గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమం పార్వతీపురం మన్యం జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఎస్.వి. మాధవ్ రెడ్డి, ఐపీఎస్ ఆదేశాల మేరకు, అదనపు ఎస్పీ వెంకటేశ్వరరావు. మరియు ఏఎస్పీ మనీషా రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించబడింది.కార్యక్రమంలో ఈగిల్ బృందం, పోలీసు సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువత మరియు ప్రజలు పాల్గొని మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి తమ వంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు.సాలూరు రూరల్ పోలీసులు మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుబడి ఉన్నారని, ప్రజలందరూ పోలీసులకు సహకరించి సమాజాన్ని మాదకద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దాలని కోరారు.

"This newspaper/periodical is published by KALIDINDI RAJA JAGADESHWAR SANTOSH from D. NO. 24-11/2-14, LANKAVARI VEEDHI, BHAVAJIPETA, 4TH LINE, NEAR MAHALAXMIGUDI, VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520003.on behalf of KALIDINDI RAJA JAGADESHWAR SANTOSH, edited by RAGHURAMA RAJU KALIDINDI and printed by PETTA VENKATA SURYANARAYANA at SREE SESHASAI ENTERPRISES. 3-88, CHANDRA THEATRE, MAIN ROAD, GOSALA, KRISHNA, ANDHRA PRADESH - 521151."